ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 07, జూన్ 2025 | 16 పేజీలు





2వ పేజీలో...

## బొగ్గు నాణ్యత పెంపుదలకు నేటి నుంచే కార్యాచరణ

- జి 13 గ్రేడ్ బొగ్గు సరఫరాకు అన్ని ఏరియాలలో చర్యలు
- జీఎంలకు సంస్థ డైరెక్టర్ల ఆదేశం

కొత్తగూడెం, జూన్ 6-(ప్రభాతవార్త)

# త్యాగానికి ప్రతీక.. బక్రీద్

**నేడు బక్రీద్ పండుగ**

**ముస్తాబైన మసీద్‌లు**

త్యాగానికి ప్రతీకగా ముస్లీం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని పవిత్రంగా జరుపుకుంటారు. ఈ వేడుకను ముస్లీం సోదరులు నేడు జరుపుకోనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బక్రీద్ వేడుకల సందర్భంగా మసీద్‌లను ముస్తాబు చేశారు. ఈ పండుగను ఈదుల్‌అజా అని కూడ అంటారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం జూన్ మాసం 10వ రోజున పొట్టేల్ ఖుర్బాని చేయడం ముస్లీంల సంప్రదాయం. జిల్లాలో శనివారం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకునేందుకు ముస్లిం సోదరులు సిద్ధమయ్యారు.

బూర్గంపహాడ్/ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త:

2 లో..



ముస్లింల ప్రధాన పండగలు రెండు ఒకటి రంజాన్ రెండవది బక్రీద్. ఈ పండుగకు ఈద్‌ఉల్ అజహ్, ఈదుజ్జహా, లేక బక్రీద్ అని కూడా అంటారు. ఇస్లామ్ క్యాలెండర్ ప్రకారం 12వ నెల జిల్ హజ్ బక్రీద్ పండుగను ముస్లింలు జరుపుకుంటారు. ఇస్లాం మతంలోని ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హజ్ తీర్థయాత్రను ఈనెలలో ముస్లింలు చేయవలసి ఉంటుంది. ఈ మాసం ప్రారంభంలోనే ముస్లిం ప్రజలు భక్తి ప్రపత్తులతో హజ్ తీర్థయాత్రకు బయలుదేరతారు... బక్రీద్ పండగను ఎందుకు జరుపుకుంటారు..?హజ్ యాత్ర కొరకు అరబ్ దేశమైన సౌదీ అరేబియాలోని



# సినీ ఫక్కీలో.. మోసం



2 లో..

ఇల్లందుటౌన్, ప్రభాతవార్త : ఒక్కరు ముగ్గురు చెప్పండి.. ఆ ముగ్గురు మరో ముగ్గురికి చెబుతారు.. అనేది మెగాస్టార్ చిరంజీవి స్టాలిన్ సినిమాలో ట్రెండింగ్ అయినా డైలాగ్.. అయితే అక్కడ మానవతా సహాయం కోసం చెప్పిన డైలాగ్.. కాగా ఇల్లందులో మాత్రం అచ్చు స్టాలిన్ సినిమాలో వాడిన డైలాగ్ ని వాడుకుంటున్నారు.. అయితే ఇక్కడ మానవతా సహాయం కోసం కాకుండా ఆర్థిక దోపిడీ కి ఉపయోగించుకుంటున్నారు కొంతమంది వ్యాపారులు.. మనీ లాండరింగ్ పేరుతో ఇల్లందు పట్టణంలో కొనసాగుతున్న ఈ వడ్డీ అక్రమ వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయల కొనసాగిస్తున్నారు. ఎవరికి అనుమానం రాకుండా కిరాణా షాపులనే అడ్డాగా మార్చుకున్నారు.

- బంగారం తాకట్టుతో దగా..
- అమాయక ఆదివాసి గిరిజనులే టార్గెట్..
- వెలుగు చూస్తున్న మోసాలు..
- స్పందించని అధికారులు..

**కిరాణా షాపులే అడ్డాగా వ్యా(మ)పారుల దందా..**

ఇల్లందు పరిసర, ఏజెన్సీ ప్రాంతాల నుండి వస్తున్న అమాయక ఆదివాసి గిరిజన, దళిత వర్గాలే వారికి టార్గెట్. కిరాణా షాప్ లో కొనుగోలు చేస్తున్న వస్తువులపై రాయితీలు ఇస్తూ మచ్చిక చేసుకుంటున్నారు. వ్యాపారులపై నమ్మకం కలిగే విధంగా వ్యవహరిస్తూ మెల్లమెల్లగా

# నేషనల్ పార్క్.. టార్గెట్

- కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్
- ఎన్ కౌంటర్‌లో రాష్ట్ర కమిటి సభ్యుడు మొయిలారపు అడేల్లు అలియాస్ బాస్కర్ మృతి

చర్ల, జూన్ 6,(ప్రభాతవార్త) ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత పరంపర కొనసాగుతుంది. ఆపరేషన్ బ్లాక్ హిల్స్ ను రెండు నెలలపాటు కొనసాగించిన కేంద్ర ప్రభుత్వం భద్రతా బలగాలు అక్కడ సైతం మావోల డెన్లను నేలమట్టం చేసారు. కర్రిగుట్టల్లో మావోయిస్టులు లేరని నిర్ధారించుకున్న పోలీస్ ఉన్నతాధికారులు అక్కడ సెర్చ్ ఆపరేషన్





2 లో..

## త్యాగానికి ప్రతీక బక్రీద్

**(మొదటి పేజీ తరువాయి..)**

మక్కా నగరానికి చేరుకుని మసీద్ లో ఉన్న కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి అక్కడ ప్రార్థనలు చేస్తారు. ఈ మసీద్ కాబా గృహం చుట్టూ ఉంది. ప్రపంచంలోని ముస్లింలందరూ కాబా వైపు తిరిగి నమాజ్ ( ప్రార్థనలు ) చేస్తారు. దీనినే ఖిబ్లా అని కూడా అంటారు. హజ్ తీర్థయాత్రకు వెళ్ళినవారు మక్కా నుండి మదీనా (ముహమ్మద్ ప్రవక్త గోరీ ఉన్ననగరం) ను సందర్శిస్తారు. అల్లాహ్ ఆదేశానుసారం ఇబ్రహీం తన ఏకైక పుత్రుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి సిద్ధమోతాడు. ఆ సంప్రదాయాన్ని స్మరిస్తూ ముస్లింలు ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారు. హిజ్రీ అంటే ఏమిటి..?బక్రీద్ అంటే బకర్ ఈద్ అని అర్థం. బకర్ అంటే జంతువని, ఈద్ అంటే పండుగని అర్థాలు ఉన్నాయి. జంతువును ఖుర్బాని ( దానం ) ఇచ్చే పండుగ కాబట్టి దీనిని ఈదుల్ ఖుర్బాని అని కూడా అంటారు. మహ్మదీయులు సంవత్సరాన్ని హిజ్రీ అనే పేరుతో పిలుసుకుంటారు. హిజ్రీ అంటే వలసపోవడం అని అర్థం. మహ్మద్ ప్రవక్త మక్కా నుండి మదీనాకు తరలివెళ్లడాన్ని హిజ్రీగా పేర్కొంటారు. ప్రతి ముస్లిం తన జీవిత కాలంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలన్నది ఇస్లాం మత సూత్రాలలో ఇదొకటి. త్యాగనిరతితోపాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను కూడా విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగలోని ప్రధాన పరమార్థం దాగిఉంది. ఖురాన్ ఏం చెబుతోంది..?ఖురాన్ ప్రకారం.. భూమిపైకి అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఇబ్రహీం ఒకరు. ఆయన మక్కా పట్టణాన్ని నిర్మించి నివాస యోగ్యంగా మార్చారు. అల్లా ఆరాధన కోసం కాబా అనే ప్రార్థనా మందిరాన్ని కూడా నిర్మించి దైవ ప్రవక్తగా ఆయన పేరుపొందాడు. ఇబ్రహీం తనకు లేకలేక పుట్టిన బిడ్డకు ఇస్మాయిల్ అని పేరు పెట్టాడు. ఓ రోజు ఇస్మాయిల్ మెడపై కత్తిపెట్టి కోస్తున్నట్టు ఇబ్రహీం కలగన్నాడు. అల్లాహ్ ఖుర్బాని కోరుతున్నాడమోనని ఓ ఒంటెను బలిస్తాడు. అయినా, మళ్లీ అదే కల రావడంతో తన కుమారుడినే బలిదానం కోరుకుంటున్నారని భావించిన ఇస్మాయిల్ సిద్ధపడ్డాడు. ఇస్మాయిల్ మెడపై కత్తి పెట్టి జుబాహ్‌కు ఇబ్రహీం ఉద్యుక్తుడవుతుండగా అతని త్యాగానికి మెచ్చిన అల్లాహ్ దీనికి బదులుగా ఓ జీవాన్ని బలివ్వాలని జిబ్రాయిల్ అనే దూత ద్వారా కోరతాడు. అప్పటి నుంచే బక్రీద్ రోజున ఖుర్బాని ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందని ముస్లిం భావిస్తున్నారు. ఖుర్బాని పరమార్థం ఏమిటి..?ఖుర్బాని అంటే పేదలకు మాంసాన్ని దానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలు ఉన్నాయి. ఖుర్బాని అంటే సాన్నిధ్యం, సామీప్యం, సమర్పణ, త్యాగం అని కూడా అర్థం. అంటే దైవ సాన్నిధ్యాన్ని పొందడం. దైవానికి సమర్పించడం. దైవం కోసం త్యాగం చేయడం అని భావం. అయితే, ఖుర్బాని ద్వారా రక్త మాంసాలు సమర్పించడం కాదని, రక్తం, ఇవి అల్లాకు చేరవని, భక్తి, పారాయణత హృదయంలో జనించే త్యాగభావం, భయభక్తులు మాత్రమే ఆయనకు చేరుతాయని ముస్లింల భావన. అంతే కాదు.. ప్రాణత్యాగానికైనా వెనుకాడడని ఇదే ఖుర్బాని పరమార్థమని ముస్లిం పెద్దలు కొందరు అంటారు. మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదల ప్రజలకు, రెండో భాగం తమ బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగిస్తారు. ఖుర్బానిగా కోడిపుంజును ఇవ్వరాదుప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ రోజున ఖుర్బాని ఇస్తారు. జిల్ హజ్ నెల 11, 12 రోజుల్లో కూడా కొన్ని చోట్ల ఖుర్బాని ఇస్తూనే ఉంటారని తెలుస్తుంది. ఖుర్బానిగా సమర్పించే జంతువులకు అవయవలోపంలేని, ఆరోగ్యకరమైనవిగా ఉండాలి. ఒంటె, మేక లేదా గొర్రెను దైవమార్గంలో సమర్పించాలి. స్థోమత కలిగిన ప్రతి ముస్లిం దీనిని విధిగా ఆచరించాలి. అల్లా నియమ నిబంధనల ప్రకారం ఖుర్బానిగా కోడిపుంజును ఇవ్వరాదు. ఐదేళ్ల వయసు పై బడిన ఒంటె, రెండేళ్ల పై బడిన ఎద్దు, కనీసం ఏడాది వయసున్న మేక, గొర్రెలను బలి ఇవ్వాలి. ఖుర్బాని చేసే వ్యక్తీ వడ్డీతో కూడిన అప్పులు ఇవ్వడం, తీసుకోవడం చేయరాదు. ఈ నియమాలను తప్పక పాటిస్తారు. బక్రీద్ పండగ రోజున మటన్ మాత్రమే... బక్రీద్ పండుగ సందర్భంగా మటన్ బిర్యానీ, మటన్ కుర్మా, మటన్ కీమా, షీర్ కుర్మా, కీర్ లాంటి వంటకాలను తయారు చేస్తారు. ఇతరత్రా వంటకాలు చేస్తారు. మృతి చెందిన వారి సమాధులను దర్శిస్తారు. అన్ని గుణాల్లోనూ దానగుణమే ఉత్తమోత్తమమైనది. ఆకలి అనేది అందరి సమానమైనది కాబట్టి ఈ పండగకు నిరుపేద కుటుంబాలకు శక్త్యనుసారంగా దానధర్మాలు చేస్తూ కొంత కొంత మందికైన ఆకలి తీర్చగాలిగాం అని సంతృప్తి చెందుతారు. ధర్మం అంటే దానగుణం ముడిపడి ఉన్నదే మానవ ధర్మం. మతం ఏదైనా మానవత్వం గొప్పది.

## సినీ ఫక్కీలో మోసం..

**(మొదటి పేజీ తరువాయి..)**

తాకట్టు వ్యాపారాలను వారికి పరిచయం చేస్తున్నారు. మీకు తెలిసిన వారు ఎవరైనా ఉంటే చెప్పండి. బంగారం తాకట్టు పెట్టుకొని తక్కువ వడ్డీ తీసుకుంటామని ముందుగా నమ్మబల్కుతున్నారు. ఇంటి అవసరాలు, పిల్లల చదువులు, వైద్య ఖర్చుల నిమిత్తం అత్యవసర సమయంలో వీరి వద్ద బంగారాన్ని తాకట్టు పెడుతున్నారు. అయితే వడ్డీల మీద వడ్డీలు కట్టి చివరకు అసలు చెల్లించినా బంగారం ఇవ్వకపోవడం ఇక్కడ జరుగుతున్న మరో తంతు. సమయం మించిపోయింది. మీ బంగారాన్ని అమ్మేశామని బెదిరిస్తున్నారు. దీంతో అమాయక ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. పట్టణంలో నిత్యం బిజీగా ఉండే ఈ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా అనేక చీకటి వ్యాపారాలు కొనసాగుతూ ఉండగా అందులో మనీ లాండరింగ్ ఒకటి. అయితే కనిపించేవి చిన్నచిన్న వ్యాపారాలే అనుకోవచ్చు. కానీ బంగారం తాకట్టు వ్యాపారం కోట్ల రూపాయలలో కొనసాగుతుందంటే ఆశ్చర్యం కలగక మానదు. ఒక్కో దుకాణంలో బంగారం తాకట్టుకు సంబంధించి పుస్తకాలు పదుల సంఖ్యలో ఉంటాయంటే అర్థం చేసుకోవచ్చు. వ్యాపారుల దృక్పథం ఆశ నుండి మొదలై దురాశ వైపు పయనిస్తున్నది. వీరి వద్ద బంగారం తాకట్టు పెడితే ఇక వదులుకోవాల్సిందే అనే పరిస్థితికి చేరిందంటే వ్యవహారం ఎందాక వెళ్ళిందో ఇట్టే అర్థం అవుతుంది.

**ప్రభుత్వ ఆదాయానికి గండి..**

ఎటువంటి అనుమతులు, లైసెన్సులు లేకుండా కొనసాగుతున్న ఈ అక్రమ వ్యాపారం వలన ప్రభుత్వ ఆదాయానికి భారీగా గడ్డిపడుతున్నది. గత నాలుగు సంవత్సరాలుగా మనీ లాండరింగ్ కు సంబంధించి ఎటువంటి లైసెన్స్ లు ఇవ్వలేదు. అదేవిధంగా పాతవి కూడా రెన్యువల్ కాలేదు. అయినా వ్యాపారం యదేచ్ఛగా కొనసాగుతున్నది.

**విస్మయం కలిగిస్తున్న అధికారుల తీరు..**

పట్టణంలో ఇంత విచ్చలివిడిగా బంగారం తాకట్టు వ్యాపారం కొనసాగుతున్నా అధికారులు స్పందించకపోవడం ప్రజలను విస్మయానికి గురిచేస్తున్నది. రోజురోజుకు బాధితులు పెరిగిపోతున్నా చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. ఇప్పటికైనా అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి చీకటి వ్యాపారానికి అడ్డుకట్ట వేసి, బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## టార్గెట్ నేషనల్ పార్క్

**(మొదటి పేజీ తరువాయి..)**

నిలిపివేసారు. మావోలకు పట్టున్న మాడ్ ఏరియా నేషనల్ పార్క్ అటవి ప్రాంతాలపై నిఘాను కట్టుదిట్టం చేసారు. ఈ క్రమంలో మళ్లీ ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి. గురువారం జరిగిన ఎన్ కౌంటర్ లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు టెండ్ లక్ష్మీ నరసింహాచలం ఆలియాస్ సుధాకర్ మృతిచెందగా శుక్రవారం జరిగిన ఎన్ కౌంటర్ లో రాష్ట్ర కమిటి సభ్యుడు మైలారపు ఆడెళ్లు ఆలియాస్ బాస్కర్ మృతిచెందాడు. అతని వద్ద నుండి ఏకే 47 తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఇతని స్వస్థలం అదిలాబాద్ జిల్లా బోధ్ మండలం పొచెర గ్రామం. సుమారు మూడు దశాబ్దాల క్రితం మావోయిస్టు ఉద్యమాల పట్ల ఆకర్షితుడై అనేక పోరాటాల్లో పాల్గొని రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎదిగారు..కాగా నేషనల్ పార్క్ ఏరియాలో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నారనే సమాచారం సెర్చ్ ఆపరేషన్ చేపట్టినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్.పి గురువారం మీడియాకు తెలిపారు. ఈ సెర్చ్ ఆపరేషన్ ని ఏడిజి వివేకానంద సిన్హా బస్తర్ దిళిశినీ ఐజి రాకేష్ అగర్వాల్ పర్యవేక్షిస్తున్నారు.

## పాల్వంచ కారకవాగులో భూ భారతి రైతు సదస్సులో పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ టౌన్, జూన్ 6 – ప్రభాతవార్త:**



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కారకవాగులో శుక్రవారం జరుగుతున్న భూ భారతి రైతు సదస్సులో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గత ప్రభుత్వంలోని ధరణి పోర్టల్ వలన తెలంగాణా రాష్ట్రంలోని రైతులు నానా అవస్థలు పడ్డారని, గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ను ఏర్పాటు చేసి, రైతుల భూ సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టిందని అన్నారు. రైతులు సదస్సుల్లో పాల్గొని, సమస్యల దరఖాస్తులు పెట్టుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దారా ప్రసాద్, రెవెన్యూ అధికారి రవికుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న, కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, వెంకటేశ్వర్లు, చాంద్ పాషా, మాలోత్ కోటినాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు నాణ్యత పెంపుదలకు నేటి నుంచే కార్యాచరణ

**కొత్తగూడెం, జూన్ 6–ప్రభాతవార్త**

సింగరేణి సంస్థ ఉత్పత్తి చేస్తున్న బొగ్గు లో జి 15 గ్రేడ్ బొగ్గును థర్మల్ విద్యుత్ కేంద్రాల వారు స్వీకరించడానికి ఆసక్తి చూపడం లేదని, కనుక అన్ని ఏరియాలలో జి 13 గ్రేడు బొగ్గును సంసిద్ధం చేసి రవాణా చేయాలని సంస్థ డైరెక్టర్లు ఆదేశించారు. శనివారం నుంచి దీనిని కార్యాచరణలో పెట్టాలని స్పష్టం చేశారు. శుక్రవారం నాడు బొగ్గు నాణ్యత పెంపుదలపై అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, క్వాలిటీ విభాగం జీఎంలు, ఇతర అధికారులతో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్. వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ పర్సనల్ కె.వెంకటేశ్వర్లు, ఈడి కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. తక్కువ గ్రేడ్ గల బొగ్గును స్వీకరించడానికి వినియోగదారులు ముందుకు రాకపోవడం వల్ల కంపెనీకి అపార నష్టం



జరిగే ప్రమాదం ఉందని, దీనిని నివారించడం కోసం జి 13 గ్రేడ్ వచ్చే విధంగా ఏరియాలలో తక్షణమే తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జి 13 గ్రేడు బొగ్గుకు థర్మల్ విద్యుత్ కేంద్రాల నుండి డిమాండ్ ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంస్థ చైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ బొగ్గు నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని పదేపదే సమావేశాల్లో కోరుతున్నారని, నాణ్యతలేని బొగ్గు వల్ల ప్రయోజనం లేదని వివరిస్తున్నారని, కనుక నాణ్యత ప్రమాణాల పెంపుదలకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు. ఆర్జీ1 ఏరియాలో జీ8 గ్రేడ్ కొనసాగేలా, అలాగే ఆర్జీ2 ఏరియాలో జీ11 గ్రేడ్ కొనసాగించేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నాణ్యత ప్రమాణాల కొరత వల్ల వినియోగదారుల నుంచి వస్తున్న ఫిర్యాదులపై కూడా సమీక్షించారు. ఇంధన సరఫరా ఒప్పందం ప్రకారం కంపెనీ ఇస్తామని ఒప్పుకున్న గ్రేడు బొగ్గును ఇవ్వనట్లయితే నష్టపరిహారం కూడా చెల్లించాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా బొగ్గు రవాణాకు సంబంధించిన సమస్యల పై చర్చించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.

# రుద్రాక్ష పల్లి లో బడిబాట

## పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి...

**సత్తుపల్లి జూన్ 5 ప్రభాత వార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సత్తుపల్లి మండలం రుద్రాక్ష పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎన్ రాజేశ్వరరావు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానందు హాజరై ప్రభుత్వ పాఠశాలల్లో బడి ఈడు గల పిల్లలందరినీ చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వం పాఠశాలలో బడి తెరవక ముందే పాఠ్య పుస్తకాలు యూనిఫాం లు విద్యార్థిని విద్యార్థులకు ముందుగానే సరఫరా చేస్తున్నామని తెలుగు ఇంగ్లీషు



మీడియం చదువు అందుబాటులో ఉందని పాఠశాలలో పిల్లల్ని చేర్పించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు. ఈనాటి పిల్లల చదివే రేపటి బంగారు భవిష్యత్తు అని, ప్రభుత్వ పాఠశాలలో అనుభవంగల ఉపాధ్యాయులు ఉన్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రాక్ష వెల్లి కొమ్ముగూడెం



పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.... సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వెంగల్ రావు నగర్ 10,11, వార్డులలో ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయ నందు శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎమ్మెల్యే ఎగరవేశారు. పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇందిరమ్మ పాలనలోనే అందించడం జరుగుతుందని దీనిలో భాగంగానే పేదలకు నేడు ఇందిరమ్మ ఇల్లు 5 లక్షల రూపాయలు తో ఉచితంగా నిర్మించే ఇవ్వటం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ కమిషనర్ కే నరసింహం హౌసింగ్ ఏఈ పవన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదే చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, తోట సుజలా రాణి, పింగళి శామ్యూల్, ఎండి కమల్ భాష దూదిపాల రాంబాబు, మాజీ కౌన్సిలర్సు, ఇందిరమ్మ లబ్ధిదారులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.

# వర్షాకాలం వస్తున్న సమయంలో శంకుస్థాపనలు చేయటం ఏంటి ?

## -ఎస్టిమేషన్లు పెంచేందుకే హడావిడిగా శంకుస్థాపన
## -తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

వర్షాకాలం సంభవిస్తున్న సమయంలో హడావిడిగా అలుగునిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయడంలో అంతర్యం ఏమిటని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రశ్నించారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జలగం వెంగళరావు ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఐదు సంవత్సరాల క్రితం భారీ వర్షాలకు అలుగు పూర్తిగా కొట్టుకుపోవడంతో అధికారికంగా 2500 ఎకరాలు పరోక్షంగా మరో 1500 ఎకరాలకు సాగునీరు అంధకా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. ఇదే విషయంపై సిపిఎం పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో అనేకమార్లు ఆందోళనలు చేపట్టడం జరిగిందన్నారు. కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి 33.55 కోట్లు నిధులు మంజూరు చేయడం స్వాగతిస్తున్నామన్నారు. కానీ వర్షాలు ప్రారంభమయ్యే సమయంలో హడావిడిగా కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పనులు ప్రారంభమయ్యాక భారీ వర్షాలు వచ్చి నిర్మాణ పనులు కొట్టుకుపోతే పరిస్థితి ఏంటన్నారు. ఇదే వంకతో తిరిగి



ప్రాజెక్టు వ్యయం (ఎస్టిమేషన్లు) పెంచే ప్రయత్నం చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అలుగు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో అధికారులు దగ్గరుండి పనులు పూర్తయ్యేలా చేయాలన్నారు. అంతేకానీ కాంట్రాక్టర్లను బాగు చేసేందుకు ప్రయత్నిస్తే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. పనులను వేగవంతం చేసి అలుగునిర్మాణం పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో.. రైతు సంఘం జిల్లా కార్యదర్శి, జిల్లా రైతు సహాయక కార్యదర్శి కునుసోత్ దర్మా, జిల్లా కమిటీ సభ్యులు కే తిరుపతిరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు చల్లపల్లి రాజా, పెద్దిని వేణు, రైతులు ప్రతాప్, కంభంపాటి కాంతారావు, రాయి రాజా, దాసరి సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

# టేకుల తండా జిపిఎస్ ఆధ్వర్యంలో బడిబాట

**కామేపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం టేకుల తండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడిఈడు గలిగిన పిల్లలందరినీ నూరు శాతం పాఠశాలలో చేర్పించాలని కోరుతూ పాఠశాల నుండి గ్రామం పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వ హించారు. మైకు తో ముమ్మరంగా ప్రచా రం కూడా నిర్వహించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, అంగన్వాడీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు యువకులతో ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులతో ఉపా ధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఐదు సంవత్సరములు నిండిన పిల్లలం దరినీ పాఠశాలలో చేర్పించండి అని ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులను తిరిగి పాఠశాలకు తీసుకురావాలని, పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలను ఉపయోగించుకోవాలని కోరారు. 25 సంవ త్సరములకు పైగా బోధన అనుభవం గల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల క్రమశి క్షణ, ఆరోగ్యం, ఆటపాటలతో విద్య మా బాధ్యత అని తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి మేము ఎప్పు డూ గ్రామస్తులతో నిలబడతామని సూ చించడం జరిగింది. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, ఖమ్మం డిడి విజయ లక్ష్మి సహకారంతో పాఠశాలలో చక్కటి డైనింగ్ సెట్ నిర్మాణం ఆర్వో వాటర్ ప్లాం ట్ ద్వారా సురక్షితమైన మంచినీటి సౌక ర్యం ఆరాధకరమైన బోధనోపకణాలతో తరగతి గదుల అలంకరణ స్వచ్ఛమైన వాతావరణంలో ఆహ్లాదకరమైన పాఠశాల భవన నిర్మాణాలు చేపట్టామని తెలిపారు . ఈ ర్యాలీ, సమావేశంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు తేజావత్ వీరన్న, ఉపాధ్యా యులు మాలోత్ రాజా, సపవట్ కిషన్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగేంద్ర బాబు, మాజీ సర్పంచులు మాన్సింగ్, శంకర్, అం గన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆరోగ్య కార్యక ర్త, ఏపిసి చైర్మన్ బుజ్జి, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు, యువకులు, మహిళలు పాల్గొ న్నారు.



# నేరాలు-దారుణాలు

## అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 26 మందికి జరిమానా...

**కొత్తగూడెం లీగల్, జూన్ 6 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 26 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు శుక్రవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ తుంగ రాకేష్ ల కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా ఒక్కరిని (1) ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతను మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా, జరిమానా విధించాగా చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్.ఐ. కె. నరేష్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా ఇరవై తొమ్మిది మంది (9) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు. వెంటనే జరిమానాలు విధించగా, అట్టి జర్మానాలు చెల్లించారు. పాల్వంచ టౌన్ ఎస్ హెచ్ ఓ కే. సుమన్ వాహన తనిఖీ చేయుచుండగా ఒక్కరు (1) ఆపి బ్రీత్ ఏనాలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం త్రాగి వాహనం నడుపుతున్నట్టుగా రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా వారు న్నేర అంగీకరించి జరిమానా చెల్లించారు. కొత్తగూడెం టూ టౌన్ ఎస్ హెచ్ ఓ టి రమేష్ కుమార్ ఎస్సైలు మహమ్మద్ కెఎం అలీ ఖాన్ బి కిషోర్ అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఎమ్. సెల్వరాజ్ లు తమ బృందంతో వాహన తనిఖీ చేస్తున్డగా పదిహేను (15) మందిని ఆపి పరీక్షంచెగా మద్యం త్రాగి వాహనము నడిపినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించి జరిమానా చెల్లించారు.

# గంజాయి పట్టివేత

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 06.**



మండల పరిధిలోని గొల్లగూడెం సీతారామ కెనాల్ బ్రిడ్జి వద్ద కారు వెనుక భాగం లో ఉన్న సీటులో తరలిస్తున్న 132 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని పట్టుకున్న గంజాయి విలువ సుమారుగా అరవై ఆరు లక్షల ఇరవై వేల రూపాయలు ఉంటుందని ఈ గంజాయి ని చింతూరు మండలం నుంచి మహారాష్ట్రలోని నాందేడ్ కు తరలిస్తున్నట్లు పట్టుబడిన వ్యక్తులు తెలిపారని, పట్టుబడ్డ వ్యక్తులు పల్లెపు పరుశురాములు, సిద్దిపేట జిల్లాకు చెందిన మరొకరని ఈ ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుంది అని అశ్వాపురం ఇన్స్పెక్టర్ మధుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**మధిర జూన్ 6 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలో అక్రమంగా నిలువ ఉంచిన 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం ను శుక్రవారం మధిర రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ లక్ష్మీ భార్గవి మాటూరుపేట గ్రామంలోని మాజీ సర్పంచ్ కుటుంబానికి చెందిన కోళ్ల ఫారం లో అక్రమంగా రేషన్ బియ్యాన్ని ఉంచారన్న సమాచారంతో తనిఖీలు నిర్వహించి 25 క్వింటాళ్ల బియ్యమును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, వివరాలను పౌరసరఫరాల విభాగం నాయబ్ తహసిల్దార్ కు సమాచారం అందించినట్లు ఎస్సై తెలిపారు.

# ఇల్లందులో రోడ్డు ప్రమాదం

## మధిర కు చెందిన మహిళ మేకల సీత మృతి

**మధిర జూన్ 6 ప్రభాతవార్త**



మధిర పట్టణం బంజారా కాలనీ చెందిన వివాహిత మహిళ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మధిర పట్టణం బంజారా కాలనీ 8వ వార్డులో నివాసముంటున్న బుడబుక్కల మేకల వెంకటేష్ భార్య(22) సీత ఈరోజు ఉదయం చిత్తు కాగితాలు ఏరుకొని జీవనం సాగిస్తుంటారు. ఈ క్రమంలో ఇల్లందు వెళ్ళగా అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మేకల సీత చనిపోగా మిగిలిన వారికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. ఇల్లందు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం - సంకల్పంతో సాకారం

## -భద్రాచలంలో ఘనంగా కార్యశాల ప్రారంభం

**భద్రాచలంటౌన్, జూన్ 6, ప్రభాతవార్త :**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల సంకల్పబద్ధ పాలనను పురస్కరించుకుని సంకల్పంతో సాకారం" అనే నినాదంతో బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ గార్డెన్ నందు శుక్రవారం ప్రత్యేక కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత 11 ఏళ్ల మోదీ పాలన మన దేశాన్ని పూర్తిగా మార్చేసిందని, ఓ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన నాయకుడు, దేశ ప్రజల ఆశీర్వాదంతో ప్రపంచమే గుర్తించే నాయకుడిగా ఎదగడం ఎంతో ప్రేరణ కలిగించే విషయమన్నారు. మోదీ పాలనలో వందే భారత్ ట్రెయిన్లు, అయోధ్యలో రామమందిర నిర్మాణం, కాశ్మీర్ నుండి 370 అధికరణ రద్దు, అంతర్యుద్ధాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తీసుకొచ్చిన ఆపరేషన్ గంగా, ఆపరేషన్ కవచం వంటి చర్యలు, ఇవన్నీ దేశ గౌరవాన్ని పెంచాయన్నారు. ఇప్పుడు భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని, ఇది మోదీ గారి నిబద్ధతకు నిదర్శనమన్నారు. గ్లోబల్





వేదికలపై భారత్ గొంతెత్తుతోందని, జీ20 సదస్సు న్యూఢిల్లీలో జరగడం వల్ల దేశ ప్రతిష్ట పెరిగిందని, ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా దేశం అభివృద్ధి మార్గంలో సాగుతోందని, ప్రతి పేదవాడి ఇంట్లోకి ఉచిత రేషన్, ఉజ్వల గ్యాస్, పక్కా ఇల్లు, మంచి రోడ్లు, మెరుగైన వైద్యం – ఇవన్నీ మోదీ సంకల్పానికి తార్కాణాలని ఉద్ఘటించారు. ఇటీవల ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత సైన్యం చూపిన సాహసం దేశంలోని ప్రతి పౌరుడిలో గర్వభావనను నింపిందని, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడం మోదీ ధైర్యవంతమైన నిర్ణయాల ఫలితమని, ఉగ్రవాదంపై పోరులో భారత్ కొత్త ఒరవడిని ప్రదర్శించిందన్నారు. ఈ సందర్భంగా ఈ నెలాఖరు వరకు పార్టీపరంగా చేయవలసిన కార్యక్రమాలను కార్యాశాలలో ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు రంగా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు చింతలచెర్వు శ్రీనివాసరావు, జల్లారపు శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, భద్రాచలం మాజీ డివిజన్ కన్వీనర్ త్రినాథ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్ , కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్షులు, మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఐటిడిఏ ఇంజనీరింగ్ విభాగం ఈఈగా పూర్తి బాధ్యతలు చేపట్టిన హరీష్

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు భద్రాచలం ఐటిడిఏ ఇంజనీరింగ్ విభాగంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ (పూర్తి అదనపు బాధ్యతలు )గా హరీష్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం నాడు ఇంజనీర్ కార్యాలయము భద్రాచలంలో డి ఈ గా విధులు నిర్వహిస్తూ భద్రాచలం ఐటీడీఏ ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ గా (పూర్తి అదనపు బాధ్యతలు) బాధ్యతలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. 07 జూలై 2013 నుండి 2016 వరకు భూపాలపల్లి ఏటూరు నాగారం ఐటీడీఏ లో ఏఈఈ గా పనిచేసి 2018లో పాల్వంచ డివిజన్లో పనిచేశానని, డిఈఈ గా పదోన్నతి పై అక్టోబర్ 2019 వ సంవత్సరంలో అశ్వరావుపేటలో పనిచేసి ఫిబ్రవరి 2021లో భద్రాచలం ఐటిడిఏలో డిఈఈ గా విధులు నిర్వహిస్తూ ఇన్చార్జి ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ గ శుక్రవారం నాడు బాధ్యతలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఇన్చార్జి ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ గా వీధులలో చేరిన హరీష్ ను కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు. నా యొక్క విధి నిర్వహణను బాధ్యతగా గిరిజనుల సంక్షేమం కోసం శాయశక్తుల కృషి చేస్తానని, అందుకు ఇంజనీరింగ్ విభాగం డీఈలు, ఏ ఈ లు ,సిబ్బంది తనకు సహకరించలని ఆయన తెలుపుతూ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమించిన గిరిజనేతరుల దరఖాస్తులను పరిశీలించాలి

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలంలోని కుర్నపల్లి పంచాయతీలో గల ఎర్రబోర్ గ్రామం నందు పాయం సన్యాసి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ దొర మాట్లాడుతూ ..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి గ్రామసభలు జరుగుతున్న సందర్భంగా 5వ షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసి హక్కుల.. పరిరక్షణ చట్టాలను రెవెన్యూ అధికారులు పరిశీలించాలని ,అలాగే షెడ్యూల్ ఏరియాలలో ప్రభుత్వ భూములు మొత్తం అన్యాక్రాంతం అయ్యాయని, అలాంటి భూముల గిరిజ నేతరుల ఆధీనంలో ఉన్న భూముల దరఖాస్తులను అధికారులు పరిశీలించి ఏజెన్సీ చట్టపరిధిలో ముందుకు పోవాలని సూచించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం షెడ్యూల్ ప్రాంతాలలో సాదాబై నామా పేరుతో పార్లమెంటు చట్టం, 1/70 చట్ట ఉల్లంఘనకు పాల్పడి షెడ్యూల్ ఏరియాలలో 40 సంవత్సరాలుగా గిరిజ నేతరులకు కానీ పట్టాలు ఒక టిఆర్ఎస్ ప్రభుత్వం హయాం లోనే అయ్యాయని గుర్తు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో మొత్తం ప్రభుత్వ భూములు వలస గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నాయని, ఆ భూముల దరఖాస్తులను భూభారతి గ్రామస్తులలో దరఖాస్తులను రెవిన్యూ అధికారులు చట్ట పరిధిలో పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోడి చలపతి, పూనెం వరప్రసాద్, మడివి ఉంగ, సోయం చంద్ర, సోడి నాగరాజ్ పాల్గొన్నారు.

# నరసాపురం హై స్కూల్ పరిధిలో బడిబాట ప్రారంభం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో గల సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాల రామకృష్ణాపురం నుండి ఘనంగా ప్రారంభించడం జరిగిందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు, కాంప్లెక్స్ నోడల్ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వసతులను సౌకర్యాలను వివరిస్తూ ప్రతి ఒక్క తల్లి తండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదవడం వలన విద్యార్థుల యొక్క భవిష్యత్తు ఏ విధంగా ఉంటుందో వివరించారు. అనంతరం నరసాపురం హైస్కూల్ ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల రామకృష్ణాపురం ప్రధాన ఉపాధ్యాయురాలు డి. సౌజన్య, మరియు గ్రామస్తులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థుల సమక్షంలో గ్రామసభను నిర్వహించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు బృందాలుగా ఏర్పడి పలు గ్రామాల్లో పర్యటించి పిల్లల తల్లిదండ్రులకు చదువు ప్రాముఖ్యత, ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు శుభవార్త

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :**



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలో గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు సోలార్ ప్యానల్ టెక్నీషియన్, ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ మరియు హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ ఉపాధి/స్వయం ఉపాధి కోర్సులకు ఒక నెల నుంచి 2 నెలల పాటు ఉచిత శిక్షణ కల్పించుటకు దరఖాస్తులు కోరుచున్నట్లు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కావున పదవ తరగతి మరియు ఆ పైన చదువుకున్న గిరిజన యువతి యువకులు శిక్షణ కోసం కులం, ఆధార్ కార్డు, పాస్ ఫోటో, స్టడీ పత్రాలను (హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ కోసం లైట్ మోటార్ వెహికల్ లైసెన్సు బ్యాడ్జి నెంబర్ తప్పనిసరి) తీసుకొని ఈనెల 13వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటీడీఏ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరుతూ ఇతర వివరముల కొరకు 8143840906, 6302608905 ఫోన్ సంప్రదించాలని ఆయన కోరారు.

# బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

## -హెచ్ఎంలను ఆదేశించిన ఎంఈవో సమ్మయ్య

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ఈ నెల 6వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరిగే బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని దుమ్ముగూడెం మండల విద్యాశాఖాధికారి సున్నం సమ్మయ్య హెచ్ఎంలను ఆదేశించారు. శుక్రవారం ఆ శాఖ కార్యాలయంలో జరిగిన అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అన్ని ప్రభుత్వ పాఠశాలల పరిధిలో గ్రామసభలు, అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం హెచ్ఎం రామారావు, పర్ణశాల ఇంచార్జ్ ప్రభాకర్, ఇతర ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :**



త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసి గ్రామాల లోనీ ఆదివాసి గిరిజనులకు, ముస్లిం ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, విద్యార్థిని, విద్యార్థులకు సేవలందిస్తున్న ముస్లిం ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఘనంగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని తెలిపారు. రంజాన్ తర్వాత వచ్చే రెండో అతిపెద్ద పండుగ బక్రీద్ పండుగ అని ఆయన అన్నారు. త్యాగాలకు ప్రతీ కగా చెప్పే బక్రీద్ పండుగను ముస్లింలు కుటుంబాలు భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కూలీల వేతనాలు చెల్లించాలి

**- మండుటెండను లెక్క చేయకుండా కదం తొక్కిన ఉపాధి కూలీలు.**

**- కలెక్టరేట్ ఎదుట ధర్నా**

కొత్తగూడెం, జూన్ 6 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ పథకం కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శుక్రవారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు, ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గించడం వల్ల పని దినాలు తగ్గిపోయాయని, వేతనాలు చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతోందని విమర్శించారు, జిల్లా లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి పని ప్రదేశాల్లో సంఘం కార్యకర్తలు విస్తృత పర్యటనలు చేశారని తెలిపారు,ఆ సందర్భంగా ఉపాధి కూలీల సమస్యలు బయటకు వచ్చాయని చెప్పారు, ముఖ్యంగా చేసిన పనికి పే స్లిప్పులు ఇవ్వడం లేదని, కనీసం ప్రభుత్వం ప్రకటించిన వేతనం కూడా ఇవ్వడం లేదని అన్నారు, మంచినీరు, టెంట్, మెడికల్ కిట్లు, రవాణా చార్జీలు లేకుండా ప్రమాదకర పరిస్థితుల్లో ఉపాధి కూలీలు పని చేస్తున్నారని తెలిపారు, ప్రభుత్వం వెంటనే ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని, మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, శెట్టి వినోద లు మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో అడవుల్లో, చెరువుల్లో పనులు చేస్తున్న కూలీల గురించి పాలకులు పట్టించుకోవడం లేదన్నారు,తమ గ్రామానికి నాలుగైదు కిలో మీటర్ల దూరంలో పనికి వెళ్తున్న కూలీలకు రవాణా చార్జీలు కూడా ఇవ్వకపోవడం విచారకరమన్నారు, పట్టాలిచ్చిన పోడు భూముల అభివృద్ధి పనులు అడ్డుకుంటున్న అదికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ... పని పూర్తి అయిన వారికి వెంటనే కొత్త పనులు కల్పించడంలో అదికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు, కొలతలతో సంబంధం లేకుండా వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు, కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు అప్పనంగా కట్టబెడుతున్న ప్రభుత్వం ఉపాధి కూలీలకు కనీస వేతనం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, శెట్టి వినోద, జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు, బత్తుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు నిమ్మల వెంకన్న, మర్మం చంద్రయ్య,ఆలేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాసేవకుడు ఇబ్రహీం మరణం బాధిత ప్రజలకు తీరనిలోటు

**- సంతాపం తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, జూన్ 6 - ప్రభాతవార్త:

ఆపదలో, కష్టాల్లో ఉన్నవారికి తానున్నానంటూ భరోసా కల్పిస్తూ తాను స్థాపించిన ట్రస్టు ద్వారా అనేక స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు నిర్వహించిన ఇబ్రహీం అకాల మృతి బాధాకరమని, బాధిత ప్రజలకు తీరని లోటని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణం, ఖిద్మతే ఇన్సానియల్ ట్రస్టు వ్యవస్థాపకుడు, బూడిదగడ్డ ఏరియాకు చెందిన కూసుమంచి గ్రామం వద్ద జరిగిని రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బూడిదగడ్డ బస్తీలో ఇబ్రహీం మృతదేహాన్ని సందర్శించిన కూనంనేని ఘననివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పేద కుటుంబమైనప్పటికీ ఆపదలో ఉన్నవారికి తనవంతు సహకారాన్ని అందించాలనే సదుద్దేశంతో ట్రస్టును స్థాపించి ట్రస్టు సభ్యుల సహకారంతో అనేక స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు నిర్వహించడని, కరోనా కష్టకాలంలో ఉపాధి కోల్పోయిన పేదలను ఆడుకున్నాడని, కరోనా బాదితుల ప్రాణాలు కాపాడేందుకు శక్తివంచన లేకుండా కృషి చేశాడన్నారు, తుఫాను, వరద భాదితులకు సహకారం అందించిందన్నారు. ట్రస్టు సేవలను మారుమూలపల్లెలకు సైతం విస్తరించి పేదలకు అండగా నిలిచాడని, అయన మహున్నతమైన ఆశయాలను కొనసాగించేలా ట్రస్టు సభ్యులు కృషి చేయాలని సూచించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, అబిద్, అజీజ్, జమీల్, సిపిఐ నాయకులు బోయిన విజయ్ కుమార్, పల్నాటి ప్రశాంత్ తదితరులున్నారు.





# టి ఏ డ్రి ఏ అలవెన్సెస్ సవరించాలని వినతి పత్రం

కొత్తగూడెం, జూన్ 6 - ప్రభాతవార్త:

ఎన్ సి డబ్ల్యూ ఏ కార్మికులకు (టిఏ/డిఏ) ట్రాన్స్పోర్ట్ / డియర్ నెస్ అలవెన్స్ లు సవరించాలని హెచ్. ఓ.డి. మురళికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు వినతి పత్రం సమర్పించారు. ఇందుకు సంబంధించిన కాపీని శుక్రవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ కార్యాలయంలో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, జీఎం పర్సనల్, ఐఆర్ అండ్ పీఎం అందుబాటులో లేని కారణంగా కార్యాలయంలో కాపీని అందించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ.. 11వ వేతన ఒప్పందం జరిగి నాలుగు సంవత్సరాలు గడిచిన ఎప్పటి వరకు టిఏ/డిఏ ఇతర అలవెన్సులు సవరించలేదని ఇందుకు సంబంధించి కోల్ ఇండియాలో పెరిగిన అలవెన్స్ లు సవరించి అమలు చేస్తున్నారని సింగరేణిలో మాత్రం ఇప్పటివరకు అమలు చేయకపోవడం వల్ల కార్మికులు నష్టపోతున్నారని అన్నారు. కంపెనీ పనుల మీద 32 కిలోమీటర్లు దాటితే టి ఏ / డి ఏ అలవెన్స్ చెల్లించాలని ఒకవేళ ఎక్స్ట్రా పని గంటలు చేసినచో వారికి అధిక పనిగంటలకు హానరోరియం పేమెంట్ మరియు బస చేసిన ఎడల వసతి అలవెన్స్ సవరించి చెల్లించాలని కోరారు. ట్రాన్స్పోర్ట్ రూల్స్ 2012 ప్రకారం కోల్ ఇండియా లో ట్రాన్స్పోర్ట్ డియర్నెస్ అలవెన్స్ రూ.650 నుండి బస అలవెన్స్ ఒక వెయ్యి నుండి రెండు వేల రూపాయలు సవరించి చెల్లింపు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ , వై. వెంకటేశ్వరరావు, అల్లి రాజేందర్ పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# గాయపడిన మూషిక జింకను కాపాడిన అటవీ అధికారులు

లక్ష్మీదేవిపల్లి, జూన్ 6 - ప్రభాతవార్త:



సుజాతనగర్ మండలం లక్ష్మీదేవిపల్లి తండా కు చెందిన ఒక రైతు పొలంలో ముంగిస దాడి లో గాయపడిన మూషిక జింకను చూసి దాని రక్షించి న రైతు బానోతు భాస్కర్ గారు వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించి కొత్తగూడెం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసుకు తీసుకురాగా స్థానిక రేంజ్ అధికారి శ్రీనివాసరావు, ఎఫ్ఎస్వో సీఎస్ఆర్ వెంకటేశ్వర్లు, పార్కు సిబ్బంది ఎఫ్డీవో కోటేశ్వరరావు ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కొత్తగూడెం ఆదేశాల మేరకు గాయపడిన మూషిక జింకను ప్రభుత్వ పశు వైద్య శాల రామవరంలోకి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స చేసిన అనంతరం ఫారెస్ట్ డివిజనల్ అధికారి కొత్తగూడెం ఆదేశాల మేరకు కిన్నెరసాని వన్యప్రాణి విభాగం యానంబైలు రేంజ్ నందు గల మూషిక జింకల సంరక్షణ కేంద్రానికి తరలించినాము.



# అటవీ శాఖ ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం

లక్ష్మీదేవిపల్లి, జూన్ 6 - ప్రభాతవార్త:



రోడ్డుప్రమాదంలో అకాల మరణం పొందిన ఎఫ్బీవో అంగోత్ సాంబశివరావు కుటుంబానికి తోటి ఉద్యోగులు వారి వారి వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ నగదును జిల్లా అటవీ అధికారి కిష్టగౌడ్ చేతుల మీదుగా శుక్రవారం మొత్తం 1,10,200/(ఒక లక్ష పదివేల రెండు వందల రూపాయల) చెక్ ను వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది, వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామకృష్ణ,ఆర్గనైసింగ్ సెక్రటరీ శోభన్ బాబు పాల్గొన్నారు

# ఎన్సీసీ అభ్యర్థులకు సర్టిపికెట్లు అందజేత

లక్ష్మీదేవిపల్లి, జూన్ 6 - ప్రభాతవార్త:



దేశానికి రెండవ రక్షణ ద ళం, మరి యు అనేక సా వ జా జి క కార్యక్రమాలు నిర్వహిస్తూ మరోవైపు వారి చదువులను ఉన్నత స్థాయిలో రాణిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల మరియు సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాల లోని దాదాపు 55 ఎన్సిసి విద్యార్థులు ఎన్సిసి అకాడమిక్ ఇయర్ పూర్తిచేసుకుని 100 శాతం రిజల్ట్ తో ఈరోజు 11 తెలంగాణ బెటాలియన్ ఎన్సిసి ఆఫీస్ ఖమ్మం లో జరిగిన సర్టిఫికెట్ డిస్ట్రిబ్యూషన్ ప్రోగ్రాంలో విద్యార్థులు 11 తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ల ఎస్.కె భద్ర గారి నుండి సర్టిఫికెట్స్ ను పొందడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ, డాక్టర్ శారద, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణచంద్రరావు, ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ శ్రీలత, డాక్టర్ జి. మధు, కళాశాల స్టాఫ్ విద్యార్థులను అభినందించడం జరిగింది.

# రూ.5 లక్షల కే ఇందిరమ్మ ఇల్లు కట్టేందుకు ముందుకు వచ్చిన బిల్డర్

**-ఆనందంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు**
**-ఎమ్మెల్యే జారేకు అభినందనలు తెలిపిన గ్రామస్తులు**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పనులు మండలంలో ముమ్మరంగా సాగుతున్నాయి చంద్రుగొండ మండలంలోని బెండలపాడు గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి అర్హులైన అందరికీ సుమారు 300 ఇందిరమ్మ ఇండ్లకు పైగా మంజూరు చేసిన అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మరో అడుగు ముందుకేసి డబ్బులు లేక సొంత ఇంటి కల నెరవేరని పేద ఇందిరమ్మ ఇళ్ల లబ్బిదారులను గుర్తించి ప్రత్యేక చొరవతో హైదరాబాదులోనే ఓ బిల్డర్ ను



మాట్లాడి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఇస్తున్న ఐదు లక్షల కే ఇందిరమ్మ ఇంటిని కట్టించి ఇచ్చేందుకు అగ్రిమెంట్ చేయించుకుని శుక్రవారం శుభపరంగా బిల్డర్ ఆ గ్రామంలో కనితి లక్ష్మి అనే ఇంటి పనులు ప్రారంభించారు . ఇందుకు గాను ఇంటి యజమాని చేయవలసిన పనులు ఒకటి బేస్మెంట్లో మట్టి నింపుకోవడం రెండవది లెట్రిన్ గొయ్యి తీయించుకోవడం మూడవది ఇంటి నిర్మాణానికి నీళ్లు కొట్టే బాధ్యత ఇంటి యజమానిదే మిగతా అన్ని బిల్డర్ సమకూర్చుకొని ఇంటిని 40 నుండి 60 రోజుల మధ్యలో ఇంటిని నిర్మించే ఇచ్చే విధంగా బిల్డర్ ఒప్పుకొని ఇంటి పనులు ప్రారంభించినట్లు ఆ గ్రామ సీనియర్ యువ నాయకుడు బొర్ర సురేష్ తెలిపారు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గ్రామంలోని మిగిలిన 110 కి పైగా ఇందిరమ్మ ఇండ్లను బిల్డర్ తో కట్టించ నున్నట్లు సురేష్ తెలిపారు . దీంతో ఇందిరమ్మ ఇల్లు వచ్చిన ఆనందం కంటే వచ్చిన ఇల్లు కట్టలేక పోతున్నామని బాధతో ఉన్న మాకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం ఇస్తున్న ఐదు లక్షల రూపాయలకే సొంతింటి కల తీరుతున్నందుకు ఎమ్మెల్యే జారే కు జీవితాంతం రుణపడి ఉంటామని పలువురు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తెలిపారు.

**-ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం .. సీతారాములు**



మా గ్రామంలో అందరితో పాటు మాకు కూడా ఇందిరమ్మ ఇల్లు వచ్చింది కానీ ఇల్లు కట్టే అంత స్తోమత మాకు లేక ఇంటి పనులు ప్రారంభించలేదం మాతోపాటు వచ్చిన అందరూ కొందరు బేస్మెంట్ లెవెల్ కొందరి స్లాబ్ లెవల్ కొందరు స్లాబులు వేయగా సొంతింటి కల నెరవేరదు అన్న సమయంలో ఎమ్మెల్యే ప్రత్యేక మా గ్రామం పై దృష్టి సారించి ఐదు లక్షల రూపాయలకే ఇంటిని కట్టించే విధంగా బిల్డర్ ను తీసుకొచ్చి ఇల్లు కట్టిస్తున్నందుకు మా కుటుంబం ఎమ్మెల్యేకు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**-ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్**
**బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించిన విద్యాశాఖ మండలాధికారి**

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 06(ప్రభాత వార్త):**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులు..విద్యాను అభ్యాసించాలని.విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద్ కు మార్ కోరారు.ఎర్రగుంట(పెద్దిరెడ్డిగూడెం)గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల్లో విద్యార్థుల ప్రవేశంకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రచారకరపత్రాన్ని పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులుతో కలిసి విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి శుక్రవారం ఆవిష్కరించారు.గ్రామంలో బడిబాట కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశంకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో అధికారి మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులు.ఉచిత పాఠ్యపుస్తకాలు.నోటు పుస్తకాలు.రెండు జతల యూనిఫాం.మధ్యాహ్న భోజనంను ప్రభుత్వం అందిన్నుందన్నారు.సాంకేతికవిషయాలపై అవగాహన, ప్రయోగాల నిర్వహణతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో డిజిటల్ పరికరాల ద్వారా నాణ్యమైన విద్యాబోధనను నేర్పిస్తున్నామన్నారు.భావితరాల బంగారు భవిష్యత్తుకై విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని హితువుపలికారు.

**-బడిబాట కార్యక్రమంలో రోజు వారి కార్యక్రమాల వివరాలు..**

జూన్ 6వ తేదీన ప్రతి గ్రామపంచాయతీలోని పాఠశాలలో మౌలిక వసతులు పై గ్రామసభలు నిర్వహించాలి. .. జూన్ 7వ తేదీన(నేడు)ప్రతీ ఇంటిని సందర్శించి బడీడు పిల్లలను గుర్తించాలి. .. జూన్ 8 నుంచి 10 తేదీ వరకు కరపత్రాలతో ఇంటింటికీ ప్రచారం,అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన, డ్రాప్ఔట్ పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడంతో పాటు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించి భవిత కేంద్రాల్లో చేర్పించాలి. .. జూన్11వ తేదీన ఇప్పటివరకు నిర్వహించిన బడిబాట కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించాలి. .. జూన్ 12వ తేదీన అమ్మ ఆదర్శ పాఠశాలాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధులతో ప్రారంభించాలి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు,యూనిఫాంలను అందించాలి. .. జూన్ 13వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం. .. జూన్ 16వ తేదీన ప్రైమరీ స్కూల్ విద్యార్థుల సామర్థ్యాల పెంపుదలకు ఫౌండేషన్ ఆఫ్ లిటరసీ అండ్ న్యూమ్రసీ, హై స్కూల్ విద్యార్థుల సామర్థ్యాల పెంపుదలకు లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంలను నిర్వహించాలి. .. జూన్ 17వ తేదీన విలీనవిద్య,బాలిక విద్యా దినోత్సవం నిర్వహించాలి. .. జూన్ 18వ తేదీన తరగతి గదుల డిజిటలీకరణపై అవగాహన,మొక్కలపెంపకం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించాలి. .. జూన్ 19వ తేదీన బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించాలని వెల్లడించారు.బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ శిరీష,పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్,గ్రామస్థులు రమణ,తదితరులు పాల్గొన్నారు.



# అభయాంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట పూజలు

**- పాల్గొన్న కొత్వాల శ్రీనివాసరావు**

**పాల్వంచ టౌన్, జూన్ 6 – ప్రభాతవార్త:**

పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో మూడు రోజులుగా జరుగనున్న విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శుక్రవారం పండితులు శ్రీమాన్ కందాల సింహాద్రి ఆనంద కుమారాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ప్రారంభించారు. ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీసీబీ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు అజ్మీరా జగదీష్, బానోత్ లక్ పతి, బానోత్ కుమార్, వాంక్ డోత్ చిన్న వీరు, ఇస్లామాట లాల్, గుగులోత్ కిషోర్, బానోత్ ప్రసాద్, ఇస్లావత్ దేవి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ఏ జలీల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వై. వెంకటేశ్వర్లు, ఎస్కే చాంద్ పాషా, మాలోత్ కోటినాయక్, అలెక్స్, తదితరులు పాల్గొన్నారు.






# నూతన కార్పొరేషన్‌కు పాల్వంచ -కొత్తగూడెం కార్పొరేషన్‌గా పేరు పెట్టాలి

**- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూన్ 6 – ప్రభాతవార్త:**




కొత్తగూడెం నియోజకవర్గంలో నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషన్ కు పాల్వంచ కొత్తగూడెం కార్పొరేషన్ గా పేరుతో బీవీ విడుదల చేయాలనీ రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచలోని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ పాల్వంచ మున్సిపాలిటీకి గత 25 సంవత్సరాలుగా ఎన్నికలు లేవనీ, కార్పొరేషన్ ఏర్పాటుతో ఎన్నికలు జరగడం శుభ పరిణామం అని అన్నారు. నూతనంగా ఏర్పడిన కార్పొరేషన్ కు పాల్వంచ కొత్తగూడెం కార్పొరేషన్ గా పేరు పెట్టాలని, కార్పొరేషన్ కార్యాలయాన్ని పాల్వంచ లోనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయాలపై ఉమ్మడి జిల్లా మంత్రులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లను, ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు లను కలిసి, వారి దృష్టికి తీసుకువెళ్తామని కొత్వాల తెలిపారు.ప్రభుత్వ అధికారులు చేపట్టే వార్డుల విభజన పారదర్శకంగా ఉండాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు జలీల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్ రావు, ఎస్వీఆర్కే ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, మిరియాల కమలాకర్, ఎస్కే చాంద్ పాషా, కందుకూరి రాము, వెంకటేశ్వర్లు, మాలోత్ కోటినాయక్, బత్తుల వెంకటేశ్వరరావు, వాసుమల్ల సుందర్ రావు, డిష్ నాగేశ్వరరావు, కటుకూరి శేఖర్, జొన్నాడ కృష్ణ, మస్నా శ్రీనివాస్, సాంబయ్య, బాషా, నందిగామ జయరాజ్, కొత్తపల్లి రవి, శనగ రామచందర్, అశ్విన్, అలెక్స్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జేఏసీ నాయకుల మీద పోలీస్ కేసులు



**కొత్తగూడెం, జూన్ 6 – ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, సింగరేణి ప్రాంతంలో ఉన్న కోల్ బ్లాకులను తెలంగాణ రాష్ట్ర మనుగడకై సింగరేణికే కేటాయించాలని జరిగిన సమ్మెలో సింగరేణిలో ఉన్న జాతీయ కార్మిక సంఘాలైనట్టి ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, బిఎంఎస్, సీఐటీయూ,టీబీజికేయస్, ఇఫ్టు సంఘాలు 2020లో కోవిడ్ సమయంలో సింగరేణి ప్రధాన కార్యాలయం ముందర ధర్నా చేపట్టిన సందర్భంలో కొత్తగూడెం 1 టౌన్ పోలీస్ వారు కోవిడ్ రూల్స్ ని వ్యతిరేకించారని, 18 మంది జేఏసీ నాయకులు మరియు వారి కార్యకర్తల మీద కేసు పెట్టడం జరిగింది. వన్ టౌన్ పోలీస్ వారు గత నెలలో ఈ 18 మందికి సమన్లు పంపి గతనెల 29 న కోర్టుకు హాజరుకమ్మని కోరడం జరిగింది. వీరు లాయర్ ద్వారా మెమోను కోర్టు కు అందించగా కోర్టు పిలుపుపై శుక్రవారం జేఏసీ నాయకులు కోర్టు వాయిదాకు హాజరుకావడం జరిగింది. మరల ఈ కేసును గౌరవ కోర్టు తదుపరి వాయిదా జూలై 24 కు వేయడం జరిగింది. బొగ్గురంగ పరిశ్రమలో కార్మికుల నిరంతర హక్కులకై మరియు బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరించకుండా పోరాటాలు చేస్తున్న జేఏసీ నాయకుల మీద కేసులు బనాయించి ఇబ్బదులకు గురిచేస్తున్న ప్రభుత్వ మరియు సింగరేణి యజమాని విధానాలను జేఏసీ నాయకులు ఖండించారు. పోలీస్ కేసులు అరెస్టులు తమ పోరాటాలను ఆపలేవని, తాము నిత్యం కంపెనీ మరియు కార్మికుల శ్రేయస్సుకి పాటుపడతామని నాయకులు పి. మాధవ నాయక్, జీవి కృష్ణారెడ్డి, వంగ వెంకట్, త్యాగరాజన్, మంద నరసింహారావు, ఏవి రామారావు, సోమిరెడ్డి, సంజీవ్ తదితరులు ఒక ప్రకటన విడుదల చేశారు.

# హైవే అండర్ పాస్ నిర్మాణం ఎత్తు పెంచాలి

సిపిఐ మండల కార్యదర్శి యంగల

**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలోని బ్రాహ్మణపల్లి మీదుగా నిర్మించే నాగపూర్ అమరావతి నేషనల్ హైవే నిర్మాణ పనుల్లో భాగంగా అండర్ పాస్ నిర్మాణం ఎత్తు పెంచాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రైతులతో కలిసి ఆయన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ... రైతులు పదుల సార్లు సమస్యను పరిశోధించాలని వేడుకుంటున్నా అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. 5మీటర్ల ఎత్తు వరకు అండర్ పాస్ నిర్మాణం చేపట్టాల్సి ఉన్నప్పటికీ నేషనల్ హైవే అధికారులు 3.5 మీటర్ల ఎత్తు వరకు మాత్రమే నిర్మాణ పనులు చేపట్టడం తో రైతులతో కలిసి పనులను అడ్డుకున్నట్లు ఆయన తెలిపారు. తక్కువ ఎత్తులో అండర్ పాస్ నిర్మాణం చేపడితే పక్కనే ఉన్న గ్రామాలకు , వ్యవసాయ పనులకు నిమిత్తం భూములకు ట్రాక్టర్, డోజర్స్, హార్వెస్టర్ వెళ్లేందుకు వీలు కాదని, దీంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నబీరవల్లి లో 160 ఎకరాల పైగా సాగు భూమి ఉందని నేషనల్ హైవేకు అవతల వైపు ఉన్నందున అండర్ పాస్ నిర్మాణం ఎత్తు 5మీటర్లు పెంచటం వల్ల వ్యవసాయ పనులకు ఆటంకం లేకుండా ఉంటుందని అన్నారు. సమస్య పరిష్కరించేంతవరకు పనులను అడ్డు



కుంటామని హైవే అధికారులను హెచ్చరించారు. తక్షణమే అధికారులు స్పందించి అండర్ పాస్ ఎత్తును పెంచి నిర్మాణ పనులు చేపట్టాలని సిపిఐ మండల సమితి పక్షాన అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పారుపల్లి నరసింహా రావు, కొంగర కృష్ణయ్య, ఏలూరి రమేష్, కొంగర శ్రీకాంత్, చిన్నబీరవల్లి మాజీ సర్పంచ్ దొంతిబోయిన రమేష్, మధిర తిలీద డైరెక్టర్ వంగాల రామారావు, వంగాల కృష్ణ, రైతులు గుడిద రాము, తెరాల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.




## రెవిన్యూ గ్రామ సదస్సులో 150 దరఖాస్తులు

మధిర జూన్ 6 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ఆర్ఓఆర్ చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవిన్యూ గ్రామ సదస్సులు నాలుగో రోజు శుక్రవారం కొనసాగాయి. ఆత్కూరు మాటూరు గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలో 150 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు తెలిపారు. ఇప్పటివరకు 9 గ్రామాలలో నిర్వహించిన గ్రామ సదస్సులలో 336 దరఖాస్తులు వివిధ సమస్యలపై రైతులు అధికారులకు అందజేసినట్లు తాసిల్దార్ తెలిపారు. గ్రామ సదస్సులకు శని ఆదివారాలు విరామం ఉందని సోమవారం తిరిగేదా ప్రకారంగా గ్రామ సదస్సులు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఇప్పటివరకు రైతులు గ్రామస్తుల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్ చేసే ప్రక్రియ కొనసాగుతున్నదని ఆయన తెలిపారు.

## కాలువల పూడిక తీత పనులు వేగవంతం

వందరోజుల కార్యచరణ అమలుపై ప్రత్యేక దృష్టి



**మధిర జూన్ 6 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్యచరణతో అమలు చేయ ప్రతిపాదించిన 100 రోజుల కార్యాశరణ ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులు వేగవంతంగా చేపట్టి నిర్వహిస్తున్నారు. రాజమండ్రి కి చెందిన పారిశుద్ధ్య కార్మికులు మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో పూడికతీత పనులను శుక్రవారం నిర్వహించారు మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ప్రత్యక్షంగా పనులను పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ పరిధిలో వందరోజుల ప్రణాళిక పనుల కింద పర్యావరణ పరిరక్షణ చర్యలను పారిశుద్ధ్య నిర్వహణ పనులను చేపట్టడం జరుగుతుందని అలాగే పట్టణంలో స్వచ్ఛత కింద అవసరమైన పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం జరిగిందని ప్రతి వీధిలో చెత్త సేకరించి పనులను మరింత వేగవంతం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పట్టణంలో వర్షాకాల ప్రారంభానికి ముందు అవసరమైన అన్ని చర్యలను చేపడుతున్నామని ప్రజలు కూడా మున్సిపాలిటీ చేపడుతున్న కార్యక్రమాలకు తోడ్పడునందించి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శివకృష్ణ వేణుగోపాల్ కృష్ణ మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇష్టానుసారం పశువులు వదిలితే చర్యలు తప్పవు

అనంతగిరి జూన్ 06 ప్రభాత వార్త:




ఇష్టానుసారంగా పశువులను వదులుతున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ ఓ ప్రకటన ద్వారా హెచ్చరించారు. పశువులను విచ్చలవిడిగా వదిలి వేయుట కారణంగా ప్రజలు, వాహనముల రాకపోకలకు తీవ్ర అవరోధం కలుగుతున్న దృష్ట్యా, పశువుల యాజమానులు తమకు సంబంధించిన పశువులను కాపల దారులు లేకుండా రోడ్లపై, వ్యవసాయ పొలాల్లో వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయనీ అన్నారు. వర్షాలు గాలి దుమ్ముల వల్ల విద్యుత్ స్తంభాలు పంట పొలాలపై తెగిపడి పశువులు మృతి చెందే అవకాశం ఉందని ఈమేరకు యజమానులు మేత మేపేందుకు కాపురుల సంరక్షకులలోనే ఉంచాలని సూచించారు. పశువుల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగితే పశువుల యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే విద్యార్థుల కు ఉజ్వల భవిష్యత్

ఏంఈవో సైదానాయక్



**హుజూర్‌నగర్ రూరల్,జూన్6,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యలభిస్తుందని బూరుగడ్డ ఏంఈవో సైదానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని బూరుగడ్డ,మాచవరం,కరక్కాయలగూడం గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకోసం విద్యాశాఖ అందిస్తున్న సౌకర్యాలు గురించి గ్రామాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులకు,గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా ఏంఈవో సైదా నాయక్ మాట్లాడుతూ బూరుగడ్డ లోని పాఠశాలలో అడ్వాన్స్ కంప్యూటర్ ల్యాబ్ లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.గ్రామీణ విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పోటీ విద్యా వ్యవస్థలో ఇప్పటినించే విద్యార్థులను ముందుంచేందుకు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థులకు ఆంగ్లంలో బోధన,నోట్‌బుక్స్,టెక్స్ట్‌బుక్స్,మెరిట్ స్కాలర్షిప్‌లు, యూనిఫామ్, పౌష్టికఆహారం, కార్పొరేట్ స్థాయి కి మించిన విద్య ,సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభిస్తున్నాయన్నారు.విద్యార్థుల మానసిక వికాసానికి సమ్మర్ క్యాంపుల ద్వారా ఆర్ట్స్,కల్చరల్,క్రాఫ్ట్,ఆంగ్లభాష పై పట్టుకోసం శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.ఆధునిక కాలంలో విలువలతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలతోనే సాధ్యం అని విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించి గవర్నమెంట్ స్కూల్ లో చేర్పిస్తున్నారని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాసరెడ్డి ,చేపూరి నర్సింహారావు, బొల్లం వెంకటేశ్వర్లు,పద్మ ,టీచర్లు ,తల్లిదండ్రులు ,గ్రామస్తులు పాల్గొన్నారు .

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

చిట్యాల తహసీల్దార్ జి. క్రిష్ణ



**చిట్యాల రూరల్, జూన్ ౦6, ప్రభాతవార్త :** భూ సమస్యలు పరిష్కరించుకునే విధంగా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని, గ్రామాల్లోని వారు సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల తహసీల్దార్ జి. క్రిష్ణ పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి, తాళ్లవెల్లంల గ్రామాల్లో శుక్రవారం తహసీల్దార్ జి. క్రిష్ణ, నాయబ్ తహసీల్దార్ విజయ ఆధ్వర్యంలో నాలుగో రోజు రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ గ్రామాలలో భూసమస్యలున్న రైతులు, యాజమానులు, హక్కుదారులు రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు అందజేశారు. సాదాబైనామ, రెవెన్యూ రికార్డుల్లో భూమి తమ పేరిట నమోదు కాలేదని, ఉన్న భూమి విస్తీర్ణంలో తక్కువగా నమోదైనదని, పేర్లు మార్పిడి కాలేదని వీటితో పాటు పలు సమస్యలపై తాళ్లవెల్లంలలో 120, చిన్నకాపర్తిలో 133 దరఖాస్తులు అందజేయగా వాటికి అధికారులు రశీదులు ఇచ్చారు. తాళ్ళవెల్లంల గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 293లోని 150 ఎకరాల భూమి ఉండగా 60 మందికి ఈ భూమిని పేదలకు ప్రభుత్వం కేటాయించి పట్టాలను ఇచ్చింది. కాని వారికి హద్దులు నిర్ణయించకపోవటంతో తమకు పట్టాలిచ్చిన భూములకు హద్దులు నిర్ణయించి ఇవ్వాలని బీజేపీ నాయకుడు చికిలంమెట్ల అశోక్ ఆధ్వర్యంలో మూకుమ్మడిగా పేదలు రెవెన్యూ సదస్సులో నాయబ్ తహసీల్దార్ విజయకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాలలో సర్వేయర్ రజనీకాంత్, ఆర్ఐలు అమర్నాథ్ రెడ్డి, జానీ షరీఫ్, సీనియర్ అసిస్టెంట్ శశిధర్, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది కృష్ణవేణి, దయాకర్, రమేష్, హరిప్రీత్ రెడ్డి, విజయ్, ఫరీద్, నదీమ్, రైతులు, భూయజమానులు, రైతులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పద్ధతి శిక్షణతోనే విద్యార్థులకు భవిష్యత్తు

పెద్దవూర జూన్ 6 ప్రభాతవార్త

శాస్త్రీయ పద్ధతి శిక్షణతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా 12 లక్షల 78వేల బడ్జెట్ తో సైన్స్ ల్యాబ్ నిర్మాణ ప్రారంభోత్సవం చేశారు. బడిబాటలో భాగంగా బడిబాట కార్యక్రమాలను కరపత్రాలను ప్రారంభించి విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని స్కూల్ ఫస్ట్ సెకండ్ వచ్చిన విద్యార్థులను సన్మానించినారు. ఈ కార్యక్రమంలో రైతు సహకార సంఘం మాజీ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పబ్బు గిరి, కాంట్రాక్టర్ ఉపేందర్ రెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఊరె వెంకన్న, కిలారి మురళి, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు తరి రాము ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఆదర్శ గ్రామంలోనే..పారిశుద్ధ్యం అస్తవ్యస్తం....?

**మురుగు, సిల్ట్,చెత్త కుప్పలతో దర్శనం...**
**చోద్యం చూస్తున్న గ్రామాధికారులు...?**
**సిబ్బంది ఉన్నా లేనట్లేనా..**
**పాలన చేసేదెవరు.. చూసేదెవరు...?**
**పెద్దమునగాల గ్రామ పంచాయతీలో వింత దుస్థితి..**
**వచ్చే వర్షాకాలనికి సంసిద్ధమయ్యేనా..**

.కొణిజర్ల జూన్ 06 ప్రభాత వార్త:




ఆహ్లాదకరమైన మానసిక ప్రశాంత వాతావరణానికి గ్రావ వాలే వట్టు గొమ్మలు.. అలాంటి గ్రామాలు ఎక్కడికక్కడ మురుగు, పూడిక, చెత్త పేరుకు పోయి పెంటదిబ్బల్లా తయారై డంపింగ్ యార్డ్ లను తలపిస్తూ దుర్గంధం వెదంజుల్లుతూ పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారినా కూడా అధికారులు పట్టింపు కరువై చోద్యంచూస్తున్నట్లుంది కొణిజర్ల మండల పరిధిలో గల ఆయా గ్రామాల్లో పారిశుధ్యం పరిస్థితి..వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలో పెద్దమునగాల గ్రామ పంచాయతీలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి, డ్రైనేజీలు నిండుకొని, మురుగునీళ్ల నిలబడి దుర్గంధం వెదజల్లుతుండగా,దానికి తోడు గ్రామానికి



ఆనుకొని ఉన్న చెరువు,గ్రామ పరిసర ప్రాంతాల్లో కొందరు గ్రామస్తులు చెత్త వేయడం అది దిబ్బల్లా పేరుకొని కంపు కొడుతుండడంతో రహదారిపై వెళ్తున్న ప్రయాణికులు ఇదేంటి దుస్థితి బాబోయ్ అంటున్న తీరు.అంతా కళ్ళకు కనబడుతున్నా పట్టించుకునేది లేనట్లుంది ఆ గ్రామ అధికారులు, సిబ్బంది వ్యవహార తీరు. నాటి ప్రభుత్వ హయాంలో పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామ పంచాయతీకి పక్కాగా డంపింగ్ యార్డును నిర్మించి, ట్రాక్టర్లను,సిబ్బందిని సమాకూర్చి వారి ద్వారా చెత్తను సేకరించి తడిచెత్త, పొడి చెత్తను వేరు చేసేలా ఆచరణ ప్రణాళికలు రచిస్తే అది మరచిన అధికారులు నిర్లక్ష్య వైఖరితో పరిశుభ్రతను ప్రక్కదోవ పట్టించి అపరిశుభ్రతను పెంచి పోషిస్తున్నట్లుంది.మరోపక్క పరిశుభ్రతకు మారుపేరు గావించి ఆదర్శ గ్రామపంచాయతీగా పెద్దమునగల గ్రామం పేరు తెచ్చుకున్నా కూడా,నేటి పరిస్థితి అందుకు భిన్నంగా ఉండడం శోచనీయం కాగా గ్రామానికి మానిహారంలా ఆనుకొని ఉన్న చెరువు ప్రధాన రహదారి ప్రక్కన



కిలోమీటర్ పొడవునా కనుచూపు మేరలో జల కళతో ఆహ్లాదాన్ని పంచుతూ, ప్రశాంత వాతావరనాన్ని కల్పిస్తున్నా కొందరు ప్రబుద్ధులు తమ ఇష్టానుసారంగా చెత్త, తదితర వాడేసిన వస్తువులు, చెరువు ఒడ్డున వేయడం, అవి కాస్త కుప్పలుగా పేరుకుపోయి దుర్గందం వెదజల్లుతుండడంతో చూసే ప్రజలు ఇదే ఇలా ఉంటే మిగతా గ్రామాల పరిస్థితి కూడా అంతే ఆద్వాణ్ణంగా ఉన్నాఏమోనని పలువురు అసహనానుమానం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం వర్షాకాలం సమీపించి వర్షాలు పడుతున్న తరుణంలో ముందే డ్రైనేజీలను పూడిక తీసి శుబ్రపరచి సిద్ధంగా ఉంచేది పోయి ఇలా పారిశుధ్యం అస్త వ్యస్తంగా ఉంచడం చూస్తే అధికారులు నిర్లక్ష్య ధోరణి ఏమాత్రం ఉందో నిలువుటద్దంగా కనబడుతుంది. ఇట్టి విషయమై సంబంధిత అధికారులు స్పందించి, చెత్తను డంపింగ్ యార్డ్లోనే పడవేయాలని మరెక్కడా పడవేయకుండా ఉండేలా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పరిశుభ్రమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రమాద బీమా పథకం అమలులో దేశానికే ఆదర్శం సింగరేణి

**- సింగరేణి బాటలో పలు రాష్ట్రాల్లో ప్రమాద బీమా పథకం అమలు**
**- కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు పంపిణీ కార్యక్రమంలో సీఎండీ**

కొత్తగూడెం, జూన్ 6 – ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా అమలు జరుపుతున్న కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ఈ రోజు దేశానికే ఆదర్శప్రాయం అయిందని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ .బలరామ్ పేర్కొన్నారు. ఇటీవల ప్రమాదంలో మృతిచెందిన మణుగూరుకు చెందిన ఈపీ ఆపరేటర్ మూల్ చంద్ విశ్వకర్మ సతీమణి హరిదేవి విశ్వకర్మకి శుక్రవారం కొత్తగూడెం హెడ్డాఫీసులో కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎండీ తన సందేశం ఇచ్చారు. మణుగూరులో ప్రమాదంలో మృతి చెందిన మూల్ చంద్ విశ్వకర్మకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కార్పొరేట్ శాలరీ అకౌంట్ ఉందని, ఈ నేపథ్యంలో ఆయన కుటుంబానికి కోటి రూపాయల బీమా వర్తించిందన్నారు. దేశంలో ఏ ఇతర రాష్ట్రాలు, ప్రభుత్వ సంస్థల్లో లేని విధంగా సింగరేణి సంస్థ తొలిసారిగా బ్యాంకుల వారితో మాట్లాడి గరిష్టంగా కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని అమలు జరపడం జరిగిందని, దీనివల్ల ప్రమాద బాధిత మృతుల కుటుంబీకులకు ఆర్థికంగా గట్టి భరోసా లభిస్తోందన్నారు. సింగరేణిలో అమలు జరుగుతున్న ఈ ప్రమాద బీమా పథకాన్ని అసోం, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలతో పాటు కోల్ ఇండియాలో కూడా అమలులోకి తీసుకువచ్చారన్నారు. బీమా రంగంలో విప్లవాత్మక పథకానికి మన రాష్ట్ర ప్రభుత్వ చొరవ, సింగరేణి ముందడుగే కారణమన్నారు. ఉద్యోగులు సుఖసంతోషాలతో ఉండాలని సంస్థ ఎప్పుడూ ఆశిస్తుందని, అయితే అనుకోని ప్రమాదాల వల్ల ఉద్యోగి మృతి చెందితే ఒక్కసారిగా ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో, బ్యాంకు వారితో మాట్లాడి శాలరీ అకౌంటు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు జరపడం జరిగిందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా 40 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా పథకాన్ని అమలు జరుపుతున్నామన్నారు. కొత్తగూడెంలో మృతుడి కుటుంబీకులకు డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ మరియు పర్సనల్ కే వెంకటేశ్వర్లు, ఎస్.బి.ఐ. డీజీఎం సత్యనారాయణ కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును హరిదేవి విశ్వకర్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(ఐఆర్, పీఎం) కవితా నాయుడు, జీఎం(ఆర్సీ) కుమారి నికోలస్, జీఎం(వెల్ఫేర్) జి.వి.కిరణ్ కుమార్, హెచ్ వో డీ (ఈఈ




సెల్) ఎ.జె.ఎం.మురళీధర్, గుర్తింపు, ప్రాతినిథ్య, అధికారుల సంఘం నాయకులు ఎస్వీ రమణ మూర్తి, ఎస్.పీతాంబరరావు, సునీల్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్సీలలో పనిచేసే సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు నిబద్ధతతో పనిచేయాలి

**-ప్రభుత్వ ఆసుపత్రులలోనే సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలి**
**-సమన్వయంతో సీజనల్ వ్యాధులను అరికట్టాలి**
**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

చర్ల, ప్రభాతవార్త :

పీహెచ్సీల పరిధిలో పనిచేసే సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సమన్వయంతో ఉంటూ పి హెచ్ సి కి వచ్చే గర్భిణీ స్త్రీలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులలోనే సాధారణ ప్రసవాలు జరిగేలా సిబ్బంది ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.శుక్రవారం ఆశా డే సందర్భంగా చర్ల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది మరియు ఆశా వర్కర్లతో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో





ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం మార్పుల వలన సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని అందుకు హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు సమన్వయంతో వారి పరిధిలోని గ్రామాలలోని ఆదివాసి గిరిజన గర్భిణీ స్త్రీల పట్ల మరియు చిన్న పిల్లల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను గుర్తించి వారిని వెంటనే పీహెచ్సీలకు తీసుకువచ్చి వైద్య పరీక్షలు చేస్తూ ఉండాలని, పొరపాటున కూడా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే విధంగా డాక్టర్లు వైద్య సిబ్బంది ఎవరు వారిని ప్రోత్సహించకూడదని, తప్పనిసరిగా పీహెచ్సీలోనే నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చూడాలని అన్నారు. సబ్ సెంటర్లలో నెలలు నిండిన గర్భిణీ స్త్రీల వివరాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని అన్నారు. మీరు తిరిగే గ్రామాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా గిరిజనులకు అవగాహన కల్పించాలని, రోడ్లపై చెత్తాచెదారం డ్రైనేజీలలో మురికి నీరు ఉండకుండా చూసే విధంగా గిరిజనులకు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకునేలా ఇంటింటికి తిరిగి తెలియజేయాలని, చెత్తాచెదారం మురికి నీరు పేరుకుపోవడం వలన దోమలు ప్రబలి టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు గిరిజన కుటుంబాలకు జాగ్రత్తలు చెప్పుతూ ఉండాలని అన్నారు. పీహెచ్ఈ లలో అన్ని రకాల జబ్బులకు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని, పనిచేసే డాక్టర్లు సిబ్బంది అందరూ స్థానికంగా ఉంటూ గిరిజనులకు ఎల్లవేళలా సేవలు అందిస్తూ ఉండాలని అన్నారు. అనంతరం పిహెచ్సి లోని రికార్డులను పరిశీలించి ఓపి రిజిస్టర్ నుండి మందుల స్టాక్, గర్భిణీ స్త్రీల నమోదు, రక్త పరీక్షల నమోదు, పీహెచ్సి లో జరిగే అన్ని రకాల టెస్టులకు సంబంధించిన అంశాలు రిజిస్టరులో తప్పనిసరిగా నమోదు చేయాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చైతన్య, డాక్టర్లు హారిక, స్పందన, సచిన్ సూపర్వైజర్లు ప్రసాద్, దుర్గ ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూరుబాక బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.2.7 కోట్లు మంజూరు

**- ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు**

దుమ్ముగూడెం ,జూన్ 06,ప్రభాతవార్త :

భద్రాచలం నుంచి చర్ల మార్గంలో దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక వద్ద కూలిన బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2 కోట్ల 70 లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వెంకట్రావు తెలిపారు. రానున్న వర్షాకాలం ఇక్కట్లు దృష్టిలో ఉంచుకొని శుక్రవారం ఎమ్మెల్యే వెంకట్రావు,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి నియోజకవర్గంలో తలెత్తే ఇబ్బందులు వివరించారు. తక్షణమే స్పందించిన మంత్రి ఈ నిర్మాణం కోసం గ్రీన్ సిగ్నల్ ఇచ్చి



నిధులు, జీవో జారీ చేశారు. ఉమ్మడి జిల్లా మంత్రుల సహకారం తోనే ఇది సాధ్యమైందని ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు తెలిపారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# పర్ణశాల రామయ్య ఆదాయం రూ.7,35,728లు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన దుమ్ము గూడెం మండలంలోని పర్ణశాల రామాలయంలో శుక్రవారం దేవ స్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... శ్రీస్వామి వారి హుండీ ఆదాయం రూ.7,35,728లు సమకూరిందని వెల్లడించారు. చివరిసారిగా హుండీలను గత నెల 7వ తేదీన లెక్కించడం జరిగిందని, సరిగ్గా నెల తరువాత



హుండీలను మరలా తెరిచి లెక్కించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ భవాని రామకృష్ణ, దేవాదాయ శాఖ పరిశీలకులు వెంకటేశ్వరరావు, పర్ణశాల ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్, స్వచ్ఛంద సేవకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఎస్సైపై మద్యం మత్తులో దాడి



## రాత్రి సమయంలో కాంగ్రెస్ శ్రేణుల హల్‌చల్

## కల్లూరు మండల కేంద్రంలో ఘటన

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

విధినిర్వహణలో ఉన్న మహిళా ఎస్సైపై మద్యం మత్తులో ఉన్న ఓ కాంగ్రెస్ నాయకుడు కల్లూరు సెంటర్‌లో రాయల్‌గా దాడికి పాల్పడ్డ ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..

సాయంత్రం ఏడుగంటల సమయంలో మద్యం మత్తులో ఉన్న తల్లాడకు చెందిన రాయల్ మురా కల్లూరులోని ఓ హోటల్‌కి వెళ్లి మాంసాహారాన్ని అడిగారు. సదరు హోటల్‌నందు ఆ ఆహారం లేకపోవడంతో రెచ్చిపోయిన రాయల్ మందుబాబులు హోటల్‌పై దాడి చేసి యజమానిని, సిబ్బందిని కొట్టి ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఇందుకు సంబంధించిన సమాచారం అందుకున్న ఎస్సై హరిత హోటల్ సెంటర్‌కు రాగా మద్యం మత్తులో ఉన్న ఆ మురా ఆమెపై దుర్భాషలాడారు. దీంతో ఆమె ఒకరిపై చేయిచేసుకున్నారు. దీంతో మరింత రెచ్చిపోయిన మద్యం బాబులు దాడి చేశారు.

ఈ దాడిలో ఆమెకు స్వల్పగాయాలయ్యాయి. దాడి ఘటనపై పోలీస్‌స్టేషన్‌కు రమ్మని ఎస్సై అడుగుతున్న ప్పటికీ ఐదు నిముషాలలో మా కాంగ్రెస్ నాయకులు వస్తారు.. మమ్మల్ని విడిపిస్తారు అంటూ హల్‌చల్ చేసి ఇతర పోలీస్ సిబ్బందిపై కూడా పరుష పదజాలంతో దూషించారు.

**నానా దుర్భషలాడుతూ దాడి చేశారు : ఎస్సై హరిత**

హోటల్‌పై దాడి జరిగిన ఘటన గురించి సమాచారం అందడంతో ఇక్కడికి వచ్చాం.. కాగా వారిని ఆపే క్రమంలో మాపై కూడా దాడి చేశారు.

# సన్న బియ్యం అగచాట్లు...!

## క్యూలో ఉండి కళ్ళు తిరిగి పడిన వృద్ధురాలు

## గంటల తరబడి క్యూలో నిరీక్షణ

## గంటకు ముగ్గురికి మాత్రమే రేషన్ ఇస్తున్నారు

## డీలర్లకు తప్పని ఆన్లైన్ కష్టాలు





ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

సన్న బియ్యం కోసం వినియోగదారులు రేషన్ షాపుల వద్ద అవస్థలు పడుతున్నారు... మూడు నెలలకు ఒకేసారి బియ్యం ఇస్తుండడంతో పెద్ద సంఖ్యలో క్యూ కడుతున్నారు... ఖమ్మం నగరంలో రమణ గుట్ట ప్రాంతం వికలాంగుల కాలనీలో ఓ రేషన్ షాప్ వద్ద వృద్ధురాలు కళ్లు తిరిగి పడిపోయింది.... దాదాపు నాలుగు గంటల పాటు క్యూలో నిలబడి అనారోగ్యానికి గురి అయింది... ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తుండడంతో కార్డు కలిగిన ప్రతి ఒక్కరు బియ్యం తీసుకుంటున్నారు... మూడు నెల బియ్యం ఒకేసారి ఇవ్వడం డీలర్లకు తలనొప్పిగా మారింది... జిల్లావ్యాప్తంగా రేషన్ షాపుల వద్ద లబ్ధిదారులు గంటలకొద్దీ క్యూలో నిలబడి అవస్థలు పడుతున్నారు... నిరీక్షణకు తోడు ఎండలు కూడా తీవ్రతరం కావడంతో ఇక్కట్లు పడుతున్నారు... జిల్లావ్యాప్తంగా తెల్ల రేషన్ కలిగిన వారంతా సన్న బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద గంటల తరబడి నిరీక్షి ంచక తప్పడం లేదు. షుగర్ బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నటువంటి వృద్ధులు సైతం గంటల తరబడి క్యూలో నిలబడి అనారోగ్యం పాలు అవుతున్నారు. అయితే రేషన్ ఇవ్వడంలో జరుగుతున్న జాప్యం విషయంలో తమ తప్పేమీ లేదని డీలర్లు అంటున్నారు. గతంలో ఏ నెలకి ఆ నెల రేషన్ ఇచ్చే విషయంలో ఒక వినియోగదారుడికి ఐదు నిమిషాల్లో రేషన్ ఇవ్వగలిగామని, ఇప్పుడు మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వాల్సి రావడంతో ఒక వినియోగదారుడు కి రేషన్ ఇవ్వడానికి 20 నిమిషాల నుండి 30 నిమిషాల వరకు సమయం తీసుకుంటుందని వారు ప్రభాతవార్తకు తెలిపారు. ఆన్లైన్లో వినియోగదారుడి వేలు ముద్రతో సరిపోల్చి రేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. అయితే సర్వర్ బిజీగా ఉండటం, వేలిముద్రలు తీసుకోవడంలో సాంకేతికంగా ఇబ్బందులు తలెత్తడం, మూడు నెలలకు సంబంధించి ఒక్కొక్క వినియోగదారుడు సార్లు వేలిముద్ర ఆన్లైన్లో తీసుకోవాల్సి రావడంతో తీవ్ర జాప్యం జరుగుతుందని డీలర్లే చెబుతున్నారు. ఈ పరిస్థితి వల్ల రేషన్ ఇవ్వడంలో జాప్యం జరుగుతున్న మాట నిజమేనని వారు పేర్కొంటున్నారు. ఒక నెల రేషన్ సరుకులు ఇచ్చినప్పుడు ఒక గంటకు ఆరుగురికి ఇవ్వగలిగామని, ఇప్పుడు గంటకు ఇద్దరు లేదా ముగ్గురికి మాత్రమే రేషన్ ఇవ్వగలుగుతున్నామని వారు చెబుతున్నారు. దీంతో వినియోగదారులు గంటలు తరబడి కిలో ఉండాల్సి వస్తుందని అదే సందర్భంలో డీలర్లు కూడా సర్వర్ డౌన్ కావడం సాంకేతిక ఇబ్బందులతో ఆలస్యం కావడంతో అవస్థలు పడక తప్పడం లేదని వారు పేర్కొంటున్నారు. అయితే ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం రెండు గంటల వరకు రేషన్ ఇస్తున్నామని 30 రోజులు పాటు ఇస్తాము ఇబ్బంది లేదు అని చెబుతున్నప్పటికీ వినియోగదారులు మాత్రం త్వరగా తీసుకెళ్లడానికే మొగ్గు చూపుతున్నారని డీలర్లు అంటున్నారు. ..... క్యూలో నిలబడి కళ్ళు తిరిగి పడిన వృద్ధురాలు.... రమణగుట్ట వికలాంగుల కాలనీకి చెందిన ఒక వృద్ధురాలు సన్న బియ్యం కోసం క్యూలో గంటల తరబడి నిలబడి ఆమె కళ్ళు తిరిగి పడిపోయింది. శుక్రవారం ఈ సంఘటన జరిగింది. ఆమె పడిపోవడంతో పక్కనున్న వాళ్లు ఆమెకు మంచినీళ్లు తాపించి ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. కాగా ఆ వృద్ధురాలి కోడలు దగ్గరుండి ఆమెను ఆసుపత్రికి తీసుకునే తీసుకెళ్లారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఇదివరకే నాలుగు లక్షల 12 వేల రేషన్ కార్డులు ఉన్నాయి 11 లక్షల 37 వేల లబ్ధిదారులు జిల్లా వ్యాప్తంగా సన్న బియ్యం పొందుతున్నారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేసింది. కొత్తగా రేషన్ కార్డు కోసం జిల్లా వ్యాప్తంగా ఆరు లక్షలకు పైగా దరఖాస్తులు రాగా తాజాగా 12,500 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు కూడా ప్రభుత్వం ఇప్పటికే అందజేసినట్లు సమాచారం. ..... కొత్త రేషన్ కార్డుల్లో కొన్నింటికి మూడు నెలల దాకా రేషన్ రాదు..... కొత్తగా జారీ చేసిన రేషన్ కార్డులలో కొన్నింటికి ఈ నెలలో అంటే మూడు నెలలకు సరిపడా రేషన్ ఇస్తుండగా, కొన్నింటికి మాత్రం ఈ నెలలో రేషన్ కేటాయింపులు జరగలేదు. కేటాయింపులు జరిగిన కార్డుదారులకు మూడు నెలలకు సరిపడా రేషన్ ఇస్తుండగా, కేటాయింపులు జరగని కార్డుదారులు మరో మూడు నెలల తర్వాత రేషన్ తీసుకునే అవకాశం ఉంటుందని తెలుస్తోంది.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## రైతు విజ్ఞాన యాత్రకు బయలుదేరిన రైతులు

రఘునాథపాలెం జూన్ 6 ప్రభాతవార్త

ఖమ్మం అర్బన్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని మండలాలైన ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం, కామేపల్లి మండలాలకు చెందినటువంటి ఆత్మ డైరెక్టర్లు, ఆయిల్ ఫామ్ పండించేటటువంటి రైతులు, వేయదలిసినటువంటి రైతులతో సత్తుపల్లి మండలం మరియు దమ్మపేట మండలాల్లోని ఆయిల్ ఫామ్ తోటలలో రైతు విజ్ఞాన యాత్రను నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఆయిల్ ఫామ్ పంటలో అధిక దిగుబడికి పాటించాల్సినటువంటి యాజమాన్య పద్ధతులను, ఆయిల్ ఫామ్ పంటలో అంతర పంటలుగా కోకో, పచ్చి వక్క, కొబ్బరి తోటల పెంపకం గురించి రైతులకు అభ్యుదయ రైతులతో మెలుకువలు నేర్పించడం జరిగింది. అదేవిధంగా గోద్రెజ్ ఆగ్రో వెట్ కంపెనీ వారి ఆయిల్ ఫామ్ కంపెనీని సందర్శించి రైతులు పండించినటువంటి ఆయిల్ ఫామ్ గెలల నుంచి నూనె తీసేటటువంటి విధానం, శుద్ధి చేయు విధానాల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ డివిజన్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వర్‌రావు గారు, ఖమ్మం డివిజన్ ఉద్యానవన అధికారి నగేష్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొనడం జరిగింది, గోద్రెజ్ కంపెనీ ప్రతినిధులు చందు, రామకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## 9న గౌడ ఆత్మగౌరవ సభ

రఘునాథ పాలెం జూన్ 6 ప్రభాతవార్త




రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో ఈనెల తొమ్మిదో తారీఖు జరగబోయే గౌడ ఆత్మ గౌరవ సభను శంకుస్థాపన కార్యక్రమం ప్రచారంలో భాగంగా మంచుకొండ గ్రామంలో గల గౌడ కుటుంబ సభ్యులందరి తో సమావేశం ఏర్పాటు చేసి సభకు ఆహ్వానించడం జరిగినది ఆ సంఘం నాయకులు నాగేశ్వరావు పేర్కొన్నారు ఈ సందర్భంగా సభ ప్రాంగణం మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ నారాయణ పరిశీలించారు గ్రామంలో ఉన్న గౌడ సోదరులందరూ భారీ ఎత్తుగా తరలిరావాలని పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రఘునాథపాలెం మండల గౌడ సంఘం నాయకులు బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్ , బండి నాగేశ్వరరావు గౌడ్ బొలగాని శ్రీనివాసరావు గౌడ్ లింగాల తిరుపతి గౌడ్ గంధసిరి వీరభద్రం గౌడ్ అర్వపల్లి రాఘవేందర్ గౌడ్ మరియు గ్రామ గౌడ్ సంఘం నాయకులు అరవపల్లి బిక్షం గౌడ్ పెద్ద గౌడ్ అరవపల్లి శ్రీను గౌడ్ మరియు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.




# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు మండల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కులసంఘాల నాయకులు**



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6 : పినపాక నియోజకవర్గం మణుగూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంజూరుచేసిన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను నిర్మించేందుకు ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని మణుగూరు మండల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కులసంఘాల నాయకులు కోరారు. శుక్రవారం మణుగూరులో ఎస్సీ, ఎస్టీ, బీసీ కులసంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. త్వరగా ఇంటిగ్రేటెడ్ స్కూలును నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడంతో స్కూలు ఏర్పాటు ఆలస్యమయ్యే పరిస్థితి ఉందని ఏజెన్సీ ఏరియాలో ప్రపంచస్థాయి విద్యను అందజేసేందుకు రాష్ట్రప్రభుత్వం మంజూరుచేసిన ఇంటిగ్రేటెడ్ స్కూలు వెనుకకు వెళ్లే పరిస్థితులు ఉన్నాయన్నారు. స్థానిక శాసనసభ్యులు స్కూలు నిర్మాణానికి త్వరగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వేర్పుల నరేష్, వీరంకి వెంకట్రావుగౌడ్, పెనుగొండ సాంబశివరావు, పొదిల వీరబాబు, పొదిల సుబ్బారావు, నర్సింహారావు, సురేందర్, ప్రసాద్, పి.రమేష్, పొడుతూరి కళ్యాణ్, జి.రవికుమార్, కవిత, నిర్మల, నాగభూషణం, కంపా రవి, కనితి సత్యనారాయణ, జగన్నాథం, వేర్పులసురేష్, శాంతి, యాకూబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తబొగ్గుగనులకు అనుమతులు తీసుకురావాలి

**- రాష్ట్ర ఐటీ మంత్రికి ఐఎఫ్‌టీయూ నాయకుల వినతి**



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కొత్తగనులతో పాటు ఉన్న గనుల విస్తరణకు అనుమతులు తీసుకురావాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ నాయకులు ఎస్డీ నాసర్‌పాషా ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఐటీ మంత్రి దుగ్గిల్ల శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేడియం స్టిక్కర్ బెల్ట్‌ల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6 :



భద్రాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ (బీటీపీఎస్) ఎంప్లాయీస్ హెల్పింగ్ హ్యాండ్స్ సామాజిక సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం గేదెల మెడలో వేసేందుకు రేడియం స్టిక్కర్ల బెల్ట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా బీటీపీఎస్ సీఈ మాట్లాడుతూ.. ప్రధాన రహదారిపై రాత్రివేళల్లో గేదెలు తిరుగుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, అనేకమంది తీవ్రంగా గాయపడడంతో పాటు మృత్యువాత పడుతున్నారన్నారు. ఈ ప్రమాదాలను నివారించేందుకు బీటీపీఎస్ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రేడియం స్టిక్కరింగ్ బెల్ట్‌లు రైతులకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో హెల్త్‌క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6 :




మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో మున్సిపల్ సిబ్బందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట గ్రామసభ




మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6 : మణుగూరు మండలం కట్టుమల్లారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్ఎం బి.సత్యదేవి, పంచాయతీ సెక్రెటరీ విజయ్‌కుమార్, గాంధీ, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐలో ప్రవేశాలకు ధరఖాస్తులు చేసుకోవాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6 : మణుగూరు, బూర్గంపాడు మండలాల్లోని ప్రభుత్వ ఐటీఐలో 2025వ సంవత్సరంలో ప్రవేశాల కోసం విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, బూర్గంపాడు మండలంలోని కృష్ణసాగర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో ఈ నెల 2వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందన్నారు. పినపాక ఏజెన్సీలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మణుగూరు, కృష్ణసాగర్ ప్రభుత్వ ఐటీఐలలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్(సివిల్), డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెన్స్(కోపా)లతో పాటు మణుగూరు ఏటీసీ కేంద్రంలో ఏర్పాటుచేసిన కోర్సులు మానిఫ్యాక్చరింగ్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రీయల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానిఫ్యాక్చరింగ్, ఆర్టిజియన్ అడ్వాన్స్‌డ్ టూల్స్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అడ్వాన్స్‌డ్ సీఅండ్‌సీ మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నాయని తెలిపారు. 10వ తరగతి పూర్తిచేసిన వారు ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చునన్నారు. ప్రవేశాలు పొందదలచినవారు సంబంధిత వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్నిపినపాక నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు.

## మణుగూరు ఏరియాలో క్వార్టర్ల మరమ్మతులు చేపట్టాలి

**- ఏరియా ఎస్వోటూ జీఎంకు టీబీజీకేఎస్ నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో క్వార్టర్ల మరమ్మతులు చేపట్టాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు బంగారి పవన్‌కుమార్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అశ్వాపురంలో కలెక్టర్ పర్యటన

అశ్వాపురం, ప్రభాతవార్త, మే 06.



మండలం లోని మిట్టగూడెం పంచాయితీ లోకొర్సా దుర్గారావు అనే వ్యక్తి కి సెర్ప్ ద్వారా మంజూరి అయిన కొర్రమీను చేపల పెంపకం యూనిట్, ఉపాధి హామీ పథకం ద్వారా అదే రైతు తవ్వించిన ఫారం ఫండ్ ను సందర్శించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.ఈ సందర్భంగా ఈ పనులను పర్యవేక్షి స్తున్న అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు, ఏపీవో సీతారామయ్య, ఏపీఎం సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, పంచాయతీ సెక్రటరీ సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, మరియు సర్ఫ్ సిసి శోభారాణి లను అభినందించారు.అనంతరం ద్విచక్ర వాహనం పై వెళ్లి డంపింగ్ యార్డ్ ను సందర్శించి గ్రామపంచాయతీలో సేకరిస్తున్న చెత్తను డంపింగ్ యార్డ్ తరలించే ముందుగానే ఇళ్లలోనే తడి చె!!త్తపొడి చెత్తగా వేరుచేసిన తరువాత నే షెడ్ కుతరలించాలని తరలించిన తర్వాత చెత్తలో వచ్చిన కట్టెలను వేరు చేసి ఒక మీటర్ గోతిలో వాటిని ఉంచి ఎండిన అట్టముక్కలతో ఆ కట్టెలను కాల్చాలని అలా కాల్చిన అనంతరం వచ్చిన బొగ్గులను సేకరించి డంపింగ్ యార్డ్ లో ఉన్నటువంటి కంపోస్టు పిట్ లో వేసి వాటికి పశువుల పేడ, మూత్రములను మిక్స్ చేసి కొన్ని రోజులు కంపోస్ట్ పిట్ లో ఉంచినట్లయితే అద్భుతమైన ఎరువు తయారవుతుందని ఈ విధంగా తయారైన ఎరువును వ్యవసాయ పొలాలకు అమ్మడం ద్వారా యూరియా కంటే బలమైన ఎరువుగా రైతులకు ఉపయోగపడుతుందని రైతులకు ఎరువుల వాడకం ఖర్చు తగ్గుతుందని వివరించడం జరిగింది.

## రైతుల భూ సమస్యలు భూభారతితోనే సాధ్యం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల**

పినపాక ప్రభాత వార్త,జూన్ 6.



రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న రైతుల భూ సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం ఎంతో మేలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం అన్నారు.రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూభారతి చట్టం అవగాహనా సదస్సులో స్థానిక రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు తీసుకోవడమే కాకుండా చట్టంపై సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.మండల పరిధిలోని మల్లారం గ్రామపంచాయతీలో శుక్రవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం పాల్గొన్న రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు మేలు జరిగే విధంగా భూభారతి చట్టాన్ని తీసుకురావడంతో రైతులందరికీ మేలు జరుగుతుందని రైతులు భూ సమస్యలు ఉంటే వారి గ్రామపంచాయతీలో నిర్వహించే అవగాహన సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమరం వెంకటేశ్వర్లు,రాములు కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

## సింగరేణి ప్రభుత్వ సహకారంతో ఇల్లు పూర్తి
## ఇల్లు గృహప్రవేశం చేసిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి జూన్ 6 ప్రభాతవార్త**

సింగరేణి బాంబు బ్లాస్టింగ్లకు పడుతున్న ఇబ్బందులు అనుభవించే వారికే తప్ప చూసేవారికి, వినే వారికి తెలియదని కిష్టారం ఎస్సీ బీసీ కాలనీ వాసులు ఎంతో కాలంగా పడుతున్న ఇబ్బందులు ఎన్నికలవేళలో గ్రామం వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కుమార్లకు వారి గోడు వినిపించుకున్నారు. వారు పడుతున్న బాధలను ఇబ్బందులను, గెలిచిన తొలి సారిగా అసెంబ్లీలో అడిగిపెట్టిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అసెంబ్లీ సమావేశంలో మొదటిసారిగా కిష్టారం బీసీ ఎస్సీ కాలనీ ప్రజలు సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్లకు పడుతున్న ఇబ్బందులను అసెంబ్లీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్. ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి సిఎండి బలరాం నాయక్ మానవతా దృక్పథంతో పరిశీలన చేసి ముందుకు వచ్చి బ్లాస్టింగ్ ల వల్ల దెబ్బతిని స్లాబులు, గోడలో బీటల వారి, కొన్ని ఇల్లు కూలటానికి సిద్ధంగా ఉన్న ఇళ్లను సైతం సింగరేణి అధికారులు గుర్తించి నా మీదట తొలిసారిగా మంజూరైన ఇల్లు సింగరేణి ఆధ్వర్యంలో వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయి. తొలిసారిగా ప్రారంభించిన ఇళ్లలో ఒక ఇల్లు పూర్తి అవ్వటంతో గురువారం మంచి రోజు కావడం వల్ల లబ్ధిదారున్ని కోరిక మేరకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద సింగరేణి జనరల్ మేనేజర్



ఎం సాలెం రాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గృహప్రవేశం చేశారు. మాట నిలబెట్టుకుని ఇల్లు మంజూరు చేయించి ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సింగరేణి జీఎం ఎం సాలెం రాజులకు లకు కిష్టారం గ్రామ బీసీ ఎస్సీ కాలనీవాసులు అపూర్వ స్వాగతం పలికారు. ఇల్లు నిర్మాణాలు సైతం దగ్గరుండి చిగా మం నిర్మించుకుంటున్నామని మా కోరిక నెరవేర్చి ఇల్లు మంజూరు చేయించి ఇచ్చినందుకు ఎమ్మెల్యే దంపతులకు సింగరేణి యాజమాన్యానికి బీసీ ఎస్సీ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్ కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాద్ ఎం వి నరసింహారావు సివిల్ ఎస్ ఈ ఏ రవికుమార్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి గ్రామ ప్రముఖులు నరుకుల్ల అప్పారావు ఉడతనైన అప్పారావు నరుకుల్ల రవి చెట్టుమల్ల ఈశ్వర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం వి రమణ గ్రామస్తులు హాజరైన వారిలో ఉన్నారు.



### ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పేదవాడి సొంతింటి కళ నెరవేర్చాలని రాష్ట్రంలో ప్రయోగాత్మంగా ఇంటికి ఐదు లక్షల రూపాయల మంజూరు చేస్తూ ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పేదవాడి కళ నెరవేర్చుతున్నారు. దీనిలో భాగంగా కిష్టారం గ్రామంలో మంజూరైన 45 ఇళ్లకు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయనంద భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టరు మట్టా దయానంద్ విజయకుమార్, గ్రామ ప్రముఖులు నరుకుల్లా అప్పారావు, ఉడతనేని అప్పారావు, నరుకుల రవి పంచాయతీ కార్యదర్శి రమణ ఈశ్వర్ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# రైతులు మెచ్చే చట్టం భూభారతి చట్టం

## -రెవిన్యూ సదస్సులో ఆర్డీవో రాజేంద్ర గౌడ్

**సత్తుపల్లి జూన్6 ప్రభాత వా ర్త :**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతులు ఉపయోగించుకోవాలని కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్ రాజేంద్ర గౌడ్ రైతులను కోరారు. సత్తుపల్లి మండలంలోని బుగ్గపాడు గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ పాల్గొని భూభారతి చట్టం వల్ల రైతులకు జరిగే ప్రయోజనాల గురించి వివరించారు. గతంలో ధరణి పోర్టల్ వల్ల ఇబ్బందులు పడ్డ రైతులు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఈ భూభారతి వాళ్ల ఆ సమస్యల పరిష్కరించుకోవచ్చని ఆర్డిఓ రైతులను కోరారు. గతంలో ముఖ్యంగా రైతులు భూములు ఉండి ఆయా సర్వే నెంబర్లు రికార్డులో ఎక్కకుండా ఉన్నటువంటి మిస్సింగ్ నెంబర్లు తప్పులున్న పేర్లు సెక్షన్ 4 ప్రకారం గా మార్చుకోవచ్చని ఆర్డిఓ రాజేంద్ర గౌడ్ ఈ సందర్భంగా రైతులకు సూచించారు. భూములు క్రయవిక్రయాలు గిఫ్ట్ డీడ్ లు తనకా రిజిస్ట్రేషన్లు సెక్షన్ 5 ప్రకారం చేసుకోవచ్చని ఆర్డీవో సూచించారు. వారసత్వం తండ్రి చనిపోయిన కుమారులు సంబంధిత డాక్యుమెంట్లు పెట్టి సెక్షన్ ఏడు ప్రకారంగా వారసత్వ భూములు పట్టా చేసుకోవచ్చని ఆర్డీవో రాజేంద్ర గౌడ్ రైతులకు సూచించారు. బుగ్గపాడు గ్రామంలో రైతుల నుంచి 89దరఖాస్తులు వచ్చాయని, గౌరి గూడెం గ్రామంలో 9 దరఖాస్తులు రైతుల నుంచి వచ్చాయని తాసిల్దార్ పున్నం సత్యనారాయణ తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తాసిల్దార్ ఏ శివకుమార్, ఆర్ ఐ హరి ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది రైతులు హాజరైన వారిలో ఉన్నారు.

# భూభారతి సదస్సులో దరఖాస్తుల వెల్లువ.

**పెనుబల్లి, జూన్ 06, ప్రభాతవా ర్త**

భూభారతి రెవిన్యూ సదస్సు లో రైతుల నుండి దరఖాస్తులు వెకువెత్తుతున్నాయి. ఈ నెల మూడు నుండి ప్రారంభం అయ్యాయి. ఎక్కువ శాతం రైతుల నుండి సాధాబైనామా కోసం గతం లో దరఖాస్తు చేసుకున్నామని వాటికి పరిష్కారం అవుతుందా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. రెవిన్యూ అధికారులు మాత్రం గతం లో దరఖాస్తు లు చేసిన రైతులు మళ్ళీ దరఖాస్తు అవసరం లేదని సాధాబైనామా విషయం కోర్టు పరిధి లో ఉందని తెలుపు తున్నారు. పాస్ పుస్తకం విషయంలో తప్పులు ఉంటే సరి చేసే అవకాశం ఉందని వివరాలతో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పరిస్కారం చూపుతామని తె లుపుతున్నారు. కొందరు రైతులు భూములు పహాణి లో నమోదు విషయం పై దరఖాస్తు లు ఇస్తున్నారు.



# వేంసూరులో ఘనంగా జరిగిన గ్రామసభ

**వేంసూర్,జూన్ 6,ప్రభాతవార్త:**

ప్రొఫెసర్ జయశంకర్ బడి బాటలో భాగంగా శుక్రవారం రోజు వేంసూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,పిఎస్ వేంసూరు,ప్రాథమిక పాఠశాల అంబేద్కర్ నగర్, హరిజనవాడ పాఠశాలల,ఉపాధ్యాయులు,అంగన్వాడి ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు,విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయులు బి.కె.నరసింహారావు అధ్యక్షతన గ్రామసభ సమావేశం ఏర్పాటు



చేయబడింది.ఈ సమావేశంలో బడిబాటలో చేయవలసిన అంశముల గురించి చర్చించడం జరిగింది.విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ నిర్వహించడం,గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాలలో జాయిన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని సూచించనైనది.ఆవాస ప్రాంతాలను ఉపాధ్యాయులు సందర్శించి కరపత్రాలను పంచుతూ ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుటకు చర్యలు తీసుకోవాలని సూచన చేయనైనది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను,బడి మానేసిన పిల్లలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ,ఉపాధ్యాయులు ,అంగన్వాడీ కార్యకర్తలు,డ్వాక్రా మహిళలు,పూర్వ విద్యార్థులు,ఆరోగ్య సిబ్బంది సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డైసీ జ్యూన్సీ భాయ్,మల్లెల్లి నాగశ్రీను,శిరీష ,లక్ష్మయ్య బాబు,రాంబాబు,రవికుమార్,విజయదుర్గ,కిషోరి ,రమాకుమారి,జమీల బేగం,కిషోర్,సిఆర్పి రమాదేవి,అంగన్వాడి ఉపాధ్యాయులు సద్గుణవతి,జయమ్మ,పుష్పకుమారి,ఆశా కార్యకర్తలు లక్ష్మీకాంత ,హేమలత, హిమాంజలి తదితరులు పాల్గొన్నారు.

# వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న మట్టా

**పెనుబల్లి, ప్రభాతవార్త జూన్ 06:**

పెనుబల్లి మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామం లో వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్.గంగదేవిపాడు గ్రామం లో బానోత్ జగన్,నాగేశ్వరావు ల తండ్రి బానోత్ సీతా రాములు వర్ధంతి సందర్బంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పెనుమళ్ళ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంది వెంకటేశ్వరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం, గంగాదేవి పాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..



# తహసిల్దార్ అనంతులకు వీడ్కోలు

**పెనుబల్లి,ప్రభాతవార్త, జూన్ 06:**

పెనుబల్లి తహసీల్దారుగా ఇటీవల ఆర్డీవో కార్యాలయం నుండి బదిలీపై వచ్చిన అనంతుల.రమేష్ గురువారం తిరిగి ఆర్డీవో కార్యాలయానికి బదిలీ అవడంతో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది శుక్రవారం అనంతుల.రమేష్ కు వీడ్కోలు పలికారు. తాసిల్దార్ పని చేసింది కేవలం 18 రోజులైనా కార్యాలయ సిబ్బందిచే మండల ప్రజలచే మన్ననలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్, విజయభాస్కర్, నూతనంగా వచ్చిన ఎమ్మార్వో సూర్యనారాయణమూర్తి తదితరులు ఉన్నారు.




# భూభారతి సదస్సులో దరఖాస్తుల వెల్లువ

**పెనుబల్లి, జూన్ 06, ప్రభాతవా ర్త**




భూభారతి రెవిన్యూ సదస్సు లో రైతుల నుండి దరఖాస్తులు వెకువెత్తుతున్నాయి. ఈ నెల మూడు నుండి ప్రారంభం అయ్యాయి. ఎక్కువ శాతం రైతుల నుండి సాధాబైనామా కోసం గతం లో దరఖాస్తు చేసుకున్నామని వాటికి పరిస్కారం అవుతుందా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. రెవిన్యూ అధికారులు మాత్రం గతం లో దరఖాస్తు లు చేసిన రైతులు మళ్ళీ దరఖాస్తు అవసరం లేదని సాధాబైనామా విషయం కోర్టు పరిధి లో ఉందని తెలుపు తున్నారు. పాస్ పుస్తకం విషయంలో తప్పులు ఉంటే సరి చేసే అవకాశం ఉందని వివరాలతో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పరిస్కారం చూపుతామని తె లుపుతున్నారు. కొందరు రైతులు భూములు పహాణి లో నమోదు విషయం పై దరఖాస్తు లు ఇస్తున్నారు.

## ఎఐయుకెఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

*దమ్మపేట, జూన్ 6 ప్రభాతవార్త:*




రైతాంగానికి అవసరమైన అన్ని రకాల సరిపడ విత్తనాలు, ఎరువులు పురుగుమందులుసబ్సిడీపై ప్రభుత్వం వెంటనే అందించాలని కోరుతూ ఎఐయుకెఎస్ ఆధ్వర్యంలోశుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా అ ఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి అమర్లపుడి రాము మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన దశలోముందుగానే ఋతుపవనాలు రాష్ట్రాన్ని తాకాయని ముందుగా వర్షాలుకురుస్తున్నాయని రాష్ట్రంలో రైతాంగమంతా ఎంతో ఆశతో 202526 కు గానువ్యవసాయ పనులు ప్రారంభించారని అన్నారు. గత సంవత్సరం అతివృష్టిఅనావృష్టితో రైతాంగం పండిరచిన పంటలు దెబ్బతిని పండిన పంటలకు సరైనగిట్టుబాటు ధరలు లేక రైతులు పూర్తిగా నష్టపోయిన్నారని అన్నారు. ఈసంవత్సరం రైతన్నమంతా ఎంతో ఆశతో వ్యవసాయ పనులు ప్రారంభించిన రైతులకఅవసరమైన విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం అందుబాటులోకి తీసుక రాక పోవడం వల్లరైతులు ఎంతో నిరాశతో ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద విత్తనాలు కొనుగోలుచేసి గతంలోగనే కల్తీ విత్తనాలతో నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. కేంద్రప్రభుత్వం వెంటనే రైతుపండిరచిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసులప్రకారం గ్యారెంటీ చట్టం చేసి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు తోడందుర్గమ్మ, పండూరి వీరబాబు, కుంజా కాంతారావు, కుంజ పాపారావు, తాటి సత్యం,రాజులు, సున్నం వీరస్వామి, ఊకే అప్పారావు, సోయం లక్ష్మయ్య, గంగాధర నాగమణితదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులలోనే మెరుగైన విద్య: హెచ్‌ఎం హరిత

*అశ్వారావుపేట రూరల్, జూన్ 6 ప్రభాతవార్త:*



ప్రభుత్వ బడులలోనే (నైపుణ్యాలు సాధించే మెరుగైన విద్య అందుతుందనికాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అన్నారు. అశ్వారావుపేటకాంప్లెక్సు పరిధిలోని వివిధ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమంలో భాగంగాగ్రామసభలు నిర్వహించారు. నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం బేబిపద్మఅధ్యక్షతన జరిగిన గ్రామసభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం ప్రభుత్వపాఠశాలలను అన్ని విధాలుగా సకల సౌకర్యాలతో బలోపేతం చేసిందని అత్యంతఖర్కీదైన డిజిటల్ విద్యాబోధన జరుగుతుందని అన్నారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులచే ఆంగ్ల,తెలుగు మాధ్యమాలలో బోధన, మధ్యాహ్నభోజనం ఉచితపాఠ్యపుస్తకాలు, రాగిజావ, కంప్యూటర్ విద్య వంటి అవకాశాలు కల్పిస్తుందనిప్రతి తరగతి గదిలో విద్యార్థులకు అనువైన సౌకర్యాలు కల్పించిందని డబ్బులువెచ్చించి ప్రయివేటు పాఠశాలలకు పంపవద్దని డబ్బులు ఉన్నత చదువులకు వినియోగించుకోవచ్చునని తల్లిదండ్రులకు గ్రామ సభ్యులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాధ్యాయులు యామిని, జ్యోతి, అమ్మ ఆదర్శ పాఠశాల విఛ కనకమహాలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్‌లు, మహిళాసమాఖ్య సభ్యులు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,పాఠశాల సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, ఐ.ఇ.ఆర్.పి రామారావు తదితరులుపాల్గొన్నారు.

## సిరులు కురిపిస్తున్న పామాయిల్ మొక్క

## !!తెలుగు రైతు అధ్యక్షులు గడ్డిపాటి సత్యం

*దమ్మపేట, జూన్ 6 ప్రభాతవార్త:*



ఆనాడు మహానుభావుడు అన్న నందమూరి తారకరామారావు నాటిన ఆయిల్ ఫామ్ మొక్కమహావృక్షమై రైతుకు సిరులు కురిపిస్తుందని తెలుగు రైతు అధ్యక్షులుగడ్డిపాటి సత్యం పేర్కొన్నారు. శుక్రవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూపామాయిల్ ఎన్ని తుఫాన్ లు వచ్చినా ఎంతమంది నరికినా మళ్ళీ మళ్ళీ లేచినిలబడి తెలుగువారి ఇంట సిరుల వర్షం కురిపిస్తున్న ఆయిల్ ఫామ్తెలుగువారి ఇళ్లలో వంటల కు రుచి చూపిస్తుందని అన్నారు. రైతులు తలెత్తుకుతిరిగే విధంగా తెలుగు రాష్ట్రాల రైతులు నిలబడ్డారంటే పామాయిల్ పంటనుసాగు చేస్తుండటం వలన నాడు అన్న నందమూరి తారక రామారావు ఆంధ్ర ప్రదేశ్‌రాష్ట్రం పెదవేగి మండలం సీతాపురం గ్రామంలో ఉండవల్లి ఇంద్రా రావు అనే రైతుపొలంలో మొట్టమొదటి ఆయిల్ ఫామ్ నాటగా మొక్క మహా వృక్షమై దినదనాభివృద్ధిచెందుతుందని అన్నారు. రైతులకు లాభాలు అందిస్తున్న ఆయిల్ ఫామ్ పంటనునేడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ ఫామ్ పంటపైప్రత్యేక దృష్టి సారించి రైతులకు పట్టాదారు పాసుబుక్కు లేకపోయినా సాదాకాగితాల మీద మొక్కలు, డ్రిప్పు పరికరాలు ఎరువులు సబ్సిడీ పై అందే విధంగా కృషి చేస్తున్నారని గడ్డిపాటి సత్యం తెలిపారు.

## ఇష్టానుసారం పశువులు వదిలితే చర్యలు తప్పవు

*అనంతగిరి జూన్ 06 ప్రభాత వార్త:*

ఇష్టానుసారంగా పశువులను వదులుతున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ ఓ ప్రకటన ద్వారా హెచ్చరించారు.పశువులను విచ్చలవిడిగా వదిలి వేయుట కారణంగా ప్రజలు,వాహనముల రాకపోకలకు తీవ్ర అవరోధం కలుగుతున్న దృష్ట్యా,పశువుల యాజమానులు తమకు సంబందించిన పశువులను కాపల దారులు లేకుండా రోడ్లపై,వ్యవసాయ పొలాల్లో వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయనీ అన్నారు. వర్షాలు గాలి దుమ్ముల వల్ల విద్యుత్ స్తంభాలు పంట పొలాలపై తెగిపడి పశువులు మృతి చెందే అవకాశం ఉందని ఈమేరకు యజమానులు మేత మేపేందుకు కాపురుల సంరక్షకులలోనే ఉంచాలని సూచించారు. పశువుల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగితే పశువుల యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## అశ్వాపురంలో బడిబాట కార్యక్రమం



*అశ్వాపురం, ప్రభాతవార్త, మే 06.*

మండలం లోని నెల్లిపాక బంజర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం నాడు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అశ్వాపురం తహశీల్దార్ రాజారావు హాజరవడం జరిగింది. ఈ సందర్బంగా తహశీల్దార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ కోసం అనేక నిధులు కేటాయిస్తున్నది అని ప్రయివేటు పాఠశాల లకు దిటుగా ప్రభుత్వ పాఠశాల లో మోలిక సదుపాయాలు, అమ్మ ఆదర్శ పాఠశాల ల ద్వారా పాఠశాలలను ఎంపిక చేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందజేయడానికి అనేక కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు కలిసి ఈ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక సెక్రటరీ వెంకటేశ్వర్లు, నెల్లిపాక మాజీ ఉపసర్పంచ్ అక్కిన అచ్యుత రామారావు,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



## ఘనంగా వెంకయ్య స్వామి ఆలయ 13వ వార్షికోత్సవం

*దమ్మపేట, జూన్ 6 ప్రభాతవార్త:*





స్థానిక శ్రీ శిరిడి సాయిబాబా మందిర ప్రాంగణంలో వేంచేసి ఉన్న వెంకయ్యస్వామి 13 వ మందిర వార్షికోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఆలయాన్ని శోభయమానంగా అలంకరించారు. ఉదయం 5 గంటల నుండిస్వామివారికి విశేష అభిషేకాలు, అనంతరం అర్చన కార్యక్రమాలు జరిపారు. దీంతోఆలయ పరిసరాలలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. విచ్చేసిన భక్తులకు ఆలయకమిటీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో శ్రీ శిరిడి సాయిబాబా మందిర కమిటీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేశప్పగూడెంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం




*అశ్వారావుపేట రూరల్, జూన్ 6 ప్రభాతవార్త:*

వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట శాస్త్రవేత్తలు డాక్టర్ పి శ్రీలత, డాక్టర్ డి స్రవంతిల ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని కేశప్పగూడెంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఉన్న ఆరు అంశాల గురించి రైతులకు వివరించారు. అలాగే అధిక సాంద్రత ప్రత్తిసాగు, మునగ సాగులో మెలకువలను వివరించారు. అంతేకాకుండా ట్రైకోడెర్మావిరిడినీ ఉపయోగించుకునే పద్ధతి గురించి, అలాగే భూమి నుండి సంక్రమించేతెగుళ్లను ఏ విధంగా నివారించుకోవాలో రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈకార్యక్రమంలో భాగంగా యూరియా మోతాదుకు మించి వాడకూడదని సాగు ఖర్చుతగ్గించుకోవాలని, అందుకోసం రైతులందరూ మట్టి పరీక్ష చేయించుకోవాలనిఅందుకోసం మట్టి నమూనా ఎలా తీసుకోవాలో కూడా రైతులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారి శివరాంప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్, పంచాయతీ సెక్రెటరీ సమ్మయ్య,స్కూల్ టీచర్ రాము, రైతులు పాల్గొన్నారు.

## బొగ్గు లారీ బోల్తా

*అశ్వారావుపేట రూరల్, జూన్ 6 ప్రభాతవార్త:*



ఎదురెదురుగా లారీలు ఢీ కొని బొగ్గు లారీ బోల్తా పడిన సంఘటన శుక్రవారంమండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని నారంవారిగూడెం గ్రామ సమీపంలోనిపామాయిల్ ఫ్యాక్టరీ ఎదురుగా సరుకుల లోడ్‌తో వెళ్తున్న లారీనిబొగ్గులోడ్‌తో వెళ్తున్న లారీలు పరస్పరం అదుపుతప్పి ఢీ కొన్నాయి. ఈప్రమాదంలో బొగ్గులారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా 108లో ప్రభుత్వవైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

# మదన్‌లాల్ సేవలు మరువలేనివి

**వైరా రింగు రోడ్డు సెంటర్‌లో మదన్‌లాల్ సంతాప సభ**
**పాల్గొన్న కొండబాల కోటేశ్వరరావు, కూరాకుల నాగభూషణం**
**కన్నీటి పర్యంతమైన నాయకులు**
**సంతాప సందర్భంగా బస్టాండ్‌లో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ**




వైరా,మే06,ప్రభాతవార్త:

వైరా మాజీ శాసనసభ్యులు వైరా నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బానోతు మదన్‌లాల్ అకాల మరణంతో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన వైరా రింగు రోడ్డు సెంటర్‌లోని ఇండోర్ స్టేడియం ఆవరణలో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత ఖమ్మం డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సంతాప కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి రాజకీయాల పట్ల ఆకర్షితుడై ఎంపిటిసి నుంచి సర్పంచ్‌గా వైరా నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజల్లో అనునిత్యం ప్రతిపక్షం గాని అధికార పక్షం గాని తనదైన శైలిలో పనిచేశారని, వైరా నియోజకవర్గంలో అభివృద్ధి అంటేనే మదన్‌లాల్ అని గుర్తు చేశారని అన్నారు. మరణం తర్వాత కూడా ఆయన సంతాప సభలను వైరా నియోజకవర్గవ్యాప్తంగా నిర్వహించడం అభిమానుల అభిమానిని అభిమానులను సంపాదించుకోవడం కూడా చాలా అరుదని అన్నారు. వైరా నియోజకవర్గంలో మళ్లీ ఇలాంటి నాయకుడు పుట్టడం అరుదని కొండబాల అన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీ నాయకులు సిపిఎం వైరా నియోజకవర్గ కార్యదర్శి భూక్యా వీరభద్రం, వైరా మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్‌రావు, బొంతు సమత, వైరా మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కామినేని శ్రీనివాసరావు, మాదినేని దుర్గాప్రసాద్, మాజీ కౌన్సిలర్లు, మాదినేని సునీత,దారెల్లి పవిత్రకుమారి, తడికమళ్ళ నాగేశ్వరరావు, వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, కారుకొండ బోస్,పారుపల్లి నాగం, గుజ్జర్లపూడి దేవరాజు, వీరబాబుయాదవ్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.





# విద్వేష బీజాలు నాటుతున్న బీజేపీ

**హామీల పై చేతులెత్తిన రేవంత్ రెడ్డి**
**నిబద్ధత గల నాయకుడు లాలయ్య**

కారేపల్లి : జూన్ 6 ప్రభాతవార్త :

దేశంలో అధికారం కోసం బిజెపి విద్వేష బీజాలు నాటుతుందని సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు పి సోమయ్య ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు విమర్శించారు. కారేపల్లి మండలం మాణిక్యారంలో సిపిఎం నాయకులు అమరజీవి రేపాకుల లాలయ్య వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. లాలయ్య స్మారక స్థూపాన్ని పీ.సోమయ్య ఆవిష్కరించగా పార్టీ పతాకాన్ని నున్న నాగేశ్వరరావు ఎగరవేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ సరిహద్దు వివాదాలు,





దేశంలో ప్రజల మధ్య కుల, మత, ప్రాంత, భాష విద్వేషాలను పెంచుతుందన్నారు. దేశాన్ని ఆలీనా దేశ వ్యవస్థనుండి అగ్ర రాజ్యం అమెరికా కు జీ హుజూర్ అనే దశకు తీసుకొచ్చారని విమర్శించారు. ఉగ్రవాదుల ఏరివేతను అర్థాంతరంగా నిలిపివేయించి దేశ అంతర్గత విషయాల్లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తల దూర్చిన ప్రధాని మోదీ నోరుమెదపటం లేదన్నారు. దిగుమతి సుంకాలు వేస్తున్న అమెరికాను పల్లెత్తు మాట అనటం లేదన్నారు. దేశాన్ని అమెరికాకు తొత్తుగా మార్చారని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో రావడానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి చేతులు ఎత్తి వేశారన్నారు. రుణమాఫీ ఆగిందని, రైతు భరోసా నిలిచిపోయిందని మిగతా ఏ పథకాలు అమలు అయ్యే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఆర్భాటంగా పథకాలు ప్రకటించడం తర్వాత నాన్చుడు ధోరణి అవలంబించడం పాలకులకు పరిపాటిగా మారిందని అన్నారు. అమరజీవి రేపాకుల లాలయ్య నిబద్ధతగల నాయకుడని కొనియాడారు నమ్మిన సిపిఐ(ఎం) సిద్ధాంతాన్ని కడవరకు ఆచరించి చూపి, నేటి తరానికి మార్గదర్శకుడుగా నిలిచారన్నారు మాణిక్యారం ప్రాంతంలో పార్టీ ప్రతిష్టతకు లాలయ్య కృషి మరువలేనిదన్నారు.

**మాణిక్యారంలో భారీ ర్యాలీ**

అమరజీవి రేపాకుల లాలయ్య వర్ధంతి సందర్భంగా మాణిక్యారంలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం స్థూపంను నాయకుల ఆవిష్కరించారు. సభాఆధ్యక్షులు వడ్డూరి వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం నాయకులు మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, నాయకులు వజ్జా మారావు, కొండబోయిన ఉమావతి,పోతర్ల నాగేశ్వరరావు,కల్తీ రామచంద్రయ్య, పండగ కొండయ్య.కరపటి సీతారాములు,ఎండి ఇస్మాయిల్, గుర్రం వెంకటేశ్వర్లు,అజ్మీర శోభన్, యనమనగండ్ల రవిబాబు, సాగబోయిన ధనమ్మ,రేగళ్ల మంగయ్య,తలారి దేవప్రకాష్, రేపాకుల వీరభద్రం,పాయం వరలక్ష్మి, రేపాకుల లాలయ్య సతీమణి వీరమ్మ, కుమార్తె నవ్య, అల్లుడు నాగేష్ ,శ్రీను పాల్గొన్నారు.

# వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించి గుర్తింపు పొందాలి

**తాళ్లగూడెంలో సిఎస్ సీ కేంద్రాన్ని**
**ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

కామేపల్లి,జూన్ 6 ప్రభాతవార్త:

వినియోగ దారులకు ఉత్తమ సేవలు అందించి మం చి గుర్తింపును పొందాలని ఇల్లందు ఎ మ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గో పాల్ రెడ్డి అన్నారు.కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంలో సిఎస్ సీ కేంద్రాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు.అనంత రం వారు మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంతం లో ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్త మ సేవలు అందించాలని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాల నే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.మహిళా శక్తి గ్రూ పులకు ప్రత్యేక రుణాలు ఇవ్వనున్నట్లు



తెలిపారు.రానున్న కాలంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అనంతరం తాళ్లగూడెం గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇ టీవల రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆర్ఎంపీ దారా సుందర్ రా వును పరామర్శించి మనోధైర్యాన్ని కల్పిం చారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభ ద్రం,కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ డి. హనుమంతరావు,సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,పింజరమడుగు మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, నల్లమోతు వెంకట నరసయ్య,తోటకూరి శివయ్య,కేలోత్ భాస్కర్ నాయక్,ఐకెపి ఎపిఎం శ్యామ్ కుమార్, పంచాయతీ కా ర్యదర్శి విజయ్,ప్రధానోపాధ్యాయులు ధ రావత్ నరసింహారావు, ఉపాధ్యాయులు,విజయ,పుష్ప,సిసి పి.శ్రీనివాస్,సిఎస్ సీ ఖమ్మం జిల్లా మేనేజర్ సురేష్,ఫయా జ్, టిడిపి కామేపల్లి మండల అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దిన్ని నరసింహారా వు,సిపిఐ నాయకులు పుచ్చకాయల,వెం కటకృష్ణ, మహిళా సంఘ నాయకులు, మహిళలు, వివిధ పార్టీల నాయకులు, సి ఆర్ పి మోహన్ తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

# డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి:

**పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

వైరా,మే06,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లి పోలీస్‌స్టేషన్ గంధం అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మున్సిపాల్ కమీషనర్ వేణు పర్యటించారు. డ్రైనేజీ కాల్వలు అస్తవ్యస్తంగా ఉండటంతో స్థానికులు డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. స్థానికులు సమస్యలు విన్న ఎమ్మెల్యే మున్సిపాల్ కమీషనర్‌తో కలిసి బ్రాహ్మణపల్లి గంధం టవర్స్ తహశీల్దార్ కార్యాలయం ఆర్‌డివో కార్యాలయం ఎదురుగా పోలీస్‌స్టేషన్ ప్రాంతాల్లో డ్రైనేజీలను పరిశీలించారు. డ్రైనేజీ సమస్య అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితి చూసి డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని మున్సిపాల్ కమీషనర్ వేణును మున్సిపాలిటీ ఇంజనీరింగ్ సిబ్బందిని కోరారు. మున్సిపాలిటీలో ఉనన డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరకాలంగా గంధం టవర్స్ ఎదురుగా ప్రధాన రహదారిపై నుండి మురునీరు ప్రవహించడం వలన ప్రధాన రహదారిపై వెళుతున్న ప్రయాణికులకు మురుగు నీరు దుర్వాసనతో ఇబ్బందులకు గురవుతున్నారని సమస్యను వెంటనే



పరిష్కరించాలని కొత్త డ్రైనేజీ నిర్మించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ మాజీ చైర్మన్ జైపాల్, కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, పమ్మి అశోక్, చెరుకూరి చలపతి, ఫనితి శ్రీను, మద్దినేని రామారావు, మున్సిపాలిటీ సిబ్బంది, మండల అధికారులు పాల్గొన్నారు.

# పదవులకు రాజీనామా చేసిన కాంగ్రెస్ నేత గుజ్జర్లపూడి రాంబాబు

కామేపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు గుజ్జర్లపూడి రాంబాబు పదవులకు శుక్ర వారం రాజీనామా చేశారు.కామేపల్లి సొసై టీ ఉపాధ్యక్ష పదవికి,పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డికి పంపిం చారు.తాను 1998 నుండి కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలకంగా పనిచేయడం జరిగిం దని,పార్టీ అభివృద్ధికి తన వంతుగా ఎనలేని సేవలు కూడా అందించడం జరిగిందన్నారు.ప్రస్తుత పరిస్థితులలో పదవులలో కొనసాగలేనని స్పష్టం చేశారు . పార్టీలో ఇక సామాన్య కార్యకర్తగానే ఉం టానని తెలిపారు.తనకు ఇప్పటివరకు సహకరించిన పార్టీ శ్రేణులతో పాటు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాగా మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు గుజ్జర్లపూడి రాంబాబు ఉన్నట్టుండి పదవులకు ఆక స్మికంగా రాజీనామా చేయడంతో కాంగ్రెస్ పార్టీలో సర్వత్రా చర్చనీయాంశం అవుతుంది.

# భూభారతి సదస్సుల్లో దరఖాస్తుల వెల్లువ

పెనుబల్లి, జూన్ 06,(ప్రభాతవార్త)

రెవిన్యూ సదస్సు లో రైతుల నుండి దరఖాస్తులు వెళువెత్తుతున్నాయి. ఈ నెల మూడు నుండి ప్రారంభం అయ్యాయి. ఎక్కువ శాతం రైతుల నుండి సాధాబైనామా కోసం గతం లో దరఖాస్తు చేసుకున్నామని వాటికి పరిష్కారం అవుతుందా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. రెవిన్యూ అధికారులు మాత్రం గతం లో దరఖాస్తు లు చేసిన రైతులు మళ్ళీ దరఖాస్తు అవసరం లేదని సాధాబైనామా విషయం కోర్టు పరిధి లో ఉందని తెలుపు తున్నారు. పాస్ పుస్తకం విషయంలో తప్పులు ఉంటే సరి చేసే అవకాశం ఉందని



వివరాలతో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పరిష్కారం చూపుతామని తె లుపుతున్నారు. కొందరు రైతులు భూములు పహాణి లో నమోదు విషయం పై దరఖాస్తు లు ఇస్తున్నారు.




# ఎన్నికల హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

సత్తుపల్లి జూన్ 6 (ప్రభాతవార్త)

సింగరేణి బాంబు బ్లాస్టింగ్లకు పడుతున్న ఇబ్బందులు అనుభవించే వారికే తప్ప చూసేవారికి, వినే వారికి తెలియదని కిష్టారం ఎస్సీ బీసీ కాలనీ వాసులు ఎంతో కాలంగా పడుతున్న ఇబ్బందులు ఎన్నికలవేళలో గ్రామం వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కుమార్లకు వారి గోడు వినిపించుకున్నారు. వారు పడుతున్న బాధలను ఇబ్బందులను, గెలిచిన తొలి సారిగా అసెంబ్లీలో అడిగిపెట్టిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అసెంబ్లీ సమావేశంలో మొదటిసారిగా కిష్టారం బీసీ ఎస్సీ కాలనీ ప్రజలు సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్లకు పడుతున్న ఇబ్బందులను అసెంబ్లీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్. ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి సిఎండి బలరాం నాయక్ మానవతా దృక్పథంతో పరిశీలన చేసి ముందుకు వచ్చి బ్లాస్టింగ్ ల వల్ల దెబ్బతిని స్లాబులు, గోడలో బీటల వారి, కొన్ని ఇల్లు కూలటానికి సిద్ధంగా ఉన్న ఇళ్ళను సైతం సింగరేణి అధికారులు గుర్తించి నా మీదట తొలిసారిగా మంజూరైన ఇల్లు సింగరేణి ఆధ్వర్యంలో వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయి. తొలిసారిగా ప్రారంభించిన ఇళ్లలో ఒక ఇల్లు పూర్తి అవ్వటంతో గురువారం మంచి రోజు కావడం వల్ల లబ్దిదారున్ని కోరిక మేరకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు సింగరేణి జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గృహప్రవేశం చేశారు. మాట నిలబెట్టుకుని ఇల్లు మంజూరు చేయించి ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సింగరేణి జీఎం ఎం సాలెం రాజులకు లకు కిష్టారం గ్రామ బీసీ ఎస్సీ కాలనీవాసులు అపూర్వ స్వాగతం పలికారు. ఇల్లు నిర్మాణాలు సైతం దగ్గరుండి మంచిగా నిర్మించుకుంటున్నామని మా కోరిక నెరవేర్చి ఇల్లు మంజూరు చేయించి ఇచ్చినందుకు ఎమ్మెల్యే దంపతులకు



సింగరేణి యాజమాన్యానికి బీసీ ఎస్సీ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవిఆర్ కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్విఆర్ ప్రహ్లాద్ ఎం వి నరసింహారావు సివిల్ ఎస్ ఈ ఏ రవికుమార్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి గ్రామ ప్రముఖులు నరుకుల్ల అప్పారావు ఉడతనేని అప్పారావు నరుకుల్ల రవి చెట్టుమల్ల ఈశ్వర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం వి రమణ గ్రామస్తులు హాజరైన వారిలో ఉన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే... రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పేదవాడి సొంతింటి కళ నెరవేర్చాలని రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా ఇంటికి ఐదు లక్షల రూపాయల మంజూరు చేస్తూ ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పేదవాడి కళ నెరవేర్చుతున్నారు. దీనిలో భాగంగా కిష్టారం గ్రామంలో మంజూరైన 45 ఇళ్లకు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టరు మట్టా దయానంద్ విజయకుమార్, గ్రామ ప్రముఖులు నరుకుల్లా అప్పారావు, ఉడతనేని అప్పారావు, నరుకుల రవి పంచాయతీ కార్యదర్శి రమణ ఈశ్వర్ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి




పెనుబల్లి, జూన్ 06, ప్రభాతవార్త, ఈనెల 8 9 తారీకుల్లో వి ఎం బంజర్ లోని అరుణోదయ స్కూల్లో జరగనున్న రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు పిలుపునిచ్చారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ రాజకీయ శిక్షణ తరగతులు పార్టీ ప్రతిష్టను పెంచే విధంగా పార్టీ కార్యకర్తలను చైతన్య రెండు రోజుల శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి గాయం తిరుపతిరావు, చలమాల నరసింహారావు, చిట్టి మోదుల కృష్ణ, నల్లమల ప్రతాప్, తడికమల్ల చిరంజీవి పాల్గొన్నారు

# తాసిల్దార్ గా నారాయణమూర్తి

పెనుబల్లి,(ప్రభాతవార్త),జూన్06:

పెనుబల్లి నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సూర్యనారాయణమూర్తి గతంలో వేంసూర్ తాసిల్దార్ గా పనిచేసి బదిలీపై వెళ్లారు గత కొంతకాలంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తూ పెనుబల్లి తాసిల్దార్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

# తహసిల్దార్ అనంతులకు వీడ్కోలు

పెనుబల్లి,(ప్రభాతవార్త), జూన్ 06:

పెనుబల్లి తహసీల్దారుగా ఇటీవల ఆర్డీవో కార్యాలయం నుండి బదిలీపై వచ్చిన అనంతుల.రమేష్ గురువారం తిరిగి ఆర్డీవో కార్యాలయానికి బదిలీ అవడంతో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది శుక్రవారం అనంతుల.రమేష్ కు వీడ్కోలు పలికారు. తాసిల్దార్ పని చేసింది కేవలం 18 రోజులైనా కార్యాలయ సిబ్బందిచే మండల ప్రజలచే మన్ననలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ . లు జగదీష్, విజయభాస్కర్, నూతనంగా వచ్చిన ఎమా ర్ఓ సూర్యనారాయణమూర్తి తదితరులు ఉన్నారు

# రైతులు మెచ్చే చట్టం భూభారతి చట్టం..

..సత్తుపల్లి జూన్6 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతులు ఉపయోగించుకోవాలని కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్ రాజేంద్ర గౌడ్ రైతులను కోరారు. సత్తుపల్లి మండలంలోని బుగ్గపాడు గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ పాల్గొని భూభారతి చట్టం వల్ల రైతులకు జరిగే ప్రయోజనాల గురించి వివరించారు. గతంలో ధరణి పోర్టల్ వల్ల ఇబ్బందులు పడ్డ రైతులు ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఈ భూభారతి వాళ్ల ఆ సమస్యల పరిష్కరించుకోవచ్చని ఆర్డిఓ రైతులను కోరారు. గతంలో ముఖ్యంగా రైతులు భూములు ఉండి ఆయా సర్వే నెంబర్లు రికార్డులో ఎక్కకుండా ఉన్నటువంటి మిస్సింగ్ నెంబర్లు తప్పులున్న పేర్లు సెక్షన్ 4 ప్రకారం గా మార్చుకోవచ్చని ఆర్డిఓ రాజేంద్ర గౌడ్ ఈ సందర్భంగా రైతులకు సూచించారు. భూములు క్రయవిక్రయాలు గిఫ్ట్ డీడ్ లు తనకా రిజిస్ట్రేషన్లు సెక్షన్ 5 ప్రకారం చేసుకోవచ్చని ఆర్డీవో సూచించారు. వారసత్వం తండ్రి చనిపోయిన కుమారులు సంబంధిత డాక్యుమెంట్లు పెట్టి సెక్షన్ ఏడు ప్రకారంగా వారసత్వ భూములు పట్టా చేసుకోవచ్చని ఆర్డీవో రాజేంద్ర గౌడ్ రైతులకు సూచించారు. బుగ్గపాడు గ్రామంలో రైతుల నుంచి 89దరఖాస్తులు వచ్చాయని, గౌరి గూడెం గ్రామంలో 9 దరఖాస్తులు రైతుల నుంచి వచ్చాయని తాసిల్దార్ పున్నం సత్యనారాయణ తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తాసిల్దార్ ఏ శివకుమార్, ఆర్ ఐ హరి ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది రైతులు హాజరైన వారిలో ఉన్నారు.

# వేంసూరులో ఘనంగా జరిగిన గ్రామసభ

వేంసూర్,జూన్ 6,(ప్రభాతవార్త)

.ప్రొఫెసర్ జయశంకర్ బడి బాటలో భాగంగా శుక్రవారం రోజు వేంసూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,పిఎస్ వేంసూరు,ప్రాథమిక పాఠశాల అంబేద్కర్ నగర్, హరిజనవాడ పాఠశాలల, ఉపాధ్యాయులు,అంగన్వాడీ ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు,విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయులు బి.కె.నరసింహారావు అధ్యక్షతన గ్రామసభ సమావేశం ఏర్పాటు చేయబడింది.ఈ సమావేశంలో బడిబాటలో చేయవలసిన అంశముల గురించి చర్చించడం జరిగింది.విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ నిర్వహించడం,గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాలలో జాయిన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని సూచించనైనది.ఆవాస ప్రాంతాలను ఉపాధ్యాయులు సందర్శించి కరపత్రాలను పంచుతూ ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుటకు చర్యలు తీసుకోవాలని సూచన చేయనైనది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను,బడి మానేసిన పిల్లలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ,ఉపాధ్యాయులు ,అంగన్వాడీ కార్యకర్తలు,డ్వాక్రా మహిళలు,పూర్వ విద్యార్థులు,ఆరోగ్య సిబ్బంది సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డైసీ జ్ఞాన్సీ భాయ్,మల్లెల్లి నాగశ్రీను,శిరీష ,లక్ష్మయ్య బాబు, రాంబాబు, రవికుమార్,విజయదుర్గ,కిషోరి ,రమాకుమారి,జమీల బేగం,కిషోర్,సిఆర్పి రమాదేవి,అంగన్వాడీ ఉపాధ్యాయులు సద్గుణవతి,జయమ్మ,పుష్పకువారి,ఆశా కార్యకర్తలు లక్ష్మీకాంత ,హేమలత, హిమాంజలి తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి

పెనుబల్లి, (ప్రభాతవార్త),జూన్ 06:

మండల పరిధిలోని కొత్త కారాయి గూడెం గ్రామ శివారులోని మామిడి తోటలో నడుస్తున్న పేకాట స్థావరంపై వీఎం బంజర ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం దాడి చేశారు ఈ దాడిలో పేకాట స్థావరం వద్ద ఇద్దరు పేకాట రాయుడులను,5350 రూపాయల నగదును, నాలుగు ద్విచక్ర వాహనాలు,54 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని పరారైన మరి కొంతమంది పేకాట రాయుళ్ల ను అరెస్ట్ చేసేందుకు గాలింపు చర్యలు చేపడుతున్నట్లు ఎస్ ఐ ఎన్ వెంకటేష్ తెలిపారు

# ముస్లిం సోదరులకు యోగా పైన అవగాహన సదస్సు

.పెనుబల్లి,(ప్రభాతవార్త), జూన్ 06:



పెనుబల్లి మండల కేంద్రం లో ఉన్న మసీదు నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలలో భాగంగా 10వ రోజున పెనుబల్లి ఆయుష్ విభాగం హోమియోపతి డాక్టర్ శ్రీనివాస్ నాయక్ గారు, యోగా ఇన్స్ట్రక్టర్లు రామకృష్ణ, శిరీష ముస్లిం సోదరులకు యోగ పైన అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా యోగా మాస్టర్ రామకృష్ణ మాట్లాడుతూ యోగా అనేది భారత జీవన విధానంలో ఒక భాగం అని, భారతదేశంలో పుట్టి పెరిగిన ప్రతి వ్యక్తి యోగా సాధన చేయాలని, ముస్లిం సోదరులు నమాజ్ చేసేటప్పుడు అనేక రకాల యోగాసనాలు తోటి నమాజు చేయడం జరుగుతుందని.. నిత్యం యోగా చేయడం వలన ప్రతి మనిషిలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, మన అఖండ భారత దేశాన్ని ఆరోగ్య భారతదేశంగా తీర్చిదిద్దవచ్చునని,ముస్లిం సోదరులందరికీ యోగ పైన అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమానికి హోమియోపతి సిబ్బంది,మరియు ఆయుర్వేద సిబ్బంది అనేక మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న మట్టా

పెనుబల్లి, (ప్రభాతవార్త జూన్ 06:

పెనుబల్లి మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామం లో వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్.గంగదేవిపాడు గ్రామం లో బానోత్ జగన్,నాగేశ్వరావు ల తండ్రి కీ " శే " లు బానోత్ సీతా రాములు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గం లీలిత రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్.ఈ కార్యక్రమం లో కల్లూరు తిలీది చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పెనుమళ్ళ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంది వెంకటేశ్వరరావు, తిలీది వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం, గంగాదేవి పాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు....

# మాదక ద్రవ్యాలను, ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలను ప్రభుత్వం నివారించాలి

**-డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్**

**నేలకొండపల్లి, జూన్ 6 ప్రభాతవార్తః**



మాదక ద్రవ్యాలను అరికట్టాలని, ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలను నివారించాలని యువతను చేతన్యవంతం చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్‌యాత్ర బృందం శుక్రవారం నేలకొండపల్లికి చేరింది. ఈ సైకిల్ యాత్ర బృందంకు డివైఎఫ్ఐ నాయకులు, సిపిఎం, వివిధ ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా స్దానిక పిఎస్సార్ సెంటర్ నందు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి మాట్లాడుతూ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే.బషీరుద్దీన్, మద్దాల ప్రభాకర్, నేలకొండపల్లి మండల డివైఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు రాసాల నవీన్, బొడ్డు మధు, జిల్లా, మండల సిపిఎం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహారావు, మందడపు మురళీకృష్ణ, వల్లంచెట్ల భాస్కరరావు, దుగ్గి నర్సింహారావు, దండా సూర్యనారాయణ, కేవిచారీ, సామాల మల్లిఖార్జున్‌రావు, పెద్దిరాజు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## గువ్వలగూడెంలో జలబిందెలతో ఊరేగింపు

**నేలకొండపల్లి, జూన్ 6 ప్రభాతవార్తః**



ఈ నెల 8వ తేదీన జరగనున్న గువ్వలగూడెం గ్రామం వద్ద గల శ్రీ గంగమ్మతల్లి దేవాలయం పునర్ నిర్మాణం, విగ్రహం ప్రతిష్టా మహోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం గ్రామంలో జలబిందెలతో ప్రజలు, భక్తులు ఊరేగింపు నిర్వహించారు. ప్రతిష్టా మూర్తులకు పూజలు చేసారు. ప్రతిస్టాంగ హోమాలు నిర్వహించారు. మూడు రోజుల పాటు ఈ ప్రతిష్టా మహోత్సవాలను జరుపనున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లిక్కి వీరబాబు, గ్రామ పెద్దలు, యాదవ సంఘం నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## బోదులబండలో బడిబాట ర్యాలీ విజయవంతం

**నేలకొండపల్లి, జూన్ 6 ప్రభాతవార్తః**




బోదులబండ గ్రామం నందు శుక్రవారం ఆగ్రామ ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్ధులు, అంగన్‌వాడీ టీచర్‌లు బడిబాట కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామం లోని ప్రతి వీధిలో వారు తిరుగుతూ విద్యార్ధుల తల్లిదండ్రులను కల్సి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా ఆంగ్ల మాధ్యమం ద్వారా విద్యను అందిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో బోదులబండ ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంతు నరేంద్ర, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉన్నం

**నేలకొండపల్లి, జూన్ 6 ప్రభాతవార్తః**

నేలకొండపల్లి లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నందు శుక్రవారం సదాశివపురం గ్రామంకు చెందిన దుంపల శౌరి, విజయరాణి దంపతుల కుమారుడి వివాహ మహోత్సవంను పురస్కరించుకుని హాజరైన నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య నూతన వధూవరులు కృష్ణ, రేణుకలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు రూ.10వేలు చొప్పున ఆర్ధిక సహాయం అందజేత

**నేలకొండపల్లి, జూన్ 6 ప్రభాతవార్తః**



ఇటీవల మృతి చెందిన మృతులకు సంభందించిన కుటుంబాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్ధిక సహకారంతో ఒక్కో కుటుంబానికి రూ.10వేలు చొప్పున నేలకొండపల్లి మండలం లోని 14 కుటుంబాలకు శుక్రవారం ఆర్ధిక సహాయంను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆధ్వర్యంలో కాంగ్రేస్ నాయకులు పంపిణీ చేసారు. గువ్వలగూడెం, ముజ్జుగూడెంలో రెండు కుటుంబాలకు, అనాసాగరం, మంగాపురంతండా, రాయగూడెం, బుద్దారం, చెరువుమాధారం, బైరవునిపల్లి, బోదులబండ, రాజేశ్వరపురం, సుర్దేపల్లి, నేలకొండపల్లి గ్రామాలలో ఒకో క్క కుటంబానికి గాను రూ.10వేలు చొప్పున ఆర్ధిక సహాయంను వారు అందచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న. కుక్కల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంను వేగవంతంగా పూర్తి చేయండి

**-ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

**నేలకొండపల్లి, జూన్ 6 ప్రభాతవార్తః**

ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు పొందిన లబ్దిదారులు ఇళ్ళ నిరా ్మణాలను



వేగవంతంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. నేలకొండపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 68 మందికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూర్ అయ్యాయి. వారిలో 40 మందికి శుక్రవారం నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలను వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రేస్ పార్టీ నాయకులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపివో శివ, స్దానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, జిల్లా, మండల కాం గ్రేస్ నాయకులు కొడాలి గోవిందరావు, మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, బొడ్డు బొందయ్య, మోర మల్లయ్య, ఐతనబోయిన శ్రీనివాసరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, షేక్.సుబాన్‌మియా, లక్కం ఏడుకొండలు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన అజ్మీర సుశీల బాయ్

**కామేపల్లి, జూన్ 6 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం గోపాలపురం తండాకు చెంది న అజ్మీర సుశీల బాయ్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా శుక్ర వారం ఎన్నికయ్యారు.పెద్ద లచ్చతండాలో నివాసం ఉండి ఎన్నో కష్టాలను ఎదుర్కొం టూ 2010 సంవత్సరంలో మహిళా సమ త సంఘంలో పనిచేస్తూ మొదలైన సుశీ ల బాయ్ ప్రస్థానం నేడు తెలంగాణ రా ష్ట్రంలో ఒక సంచలనంగా పేరు ప్రఖ్యాత లు తెచ్చుకున్నారు.తదనానంతరం లం బాడి హక్కుల పోరాట సమితి మహిళా మండల అధ్యక్షురాలుగా మొదలైన అజ్మీ ర సుశీల బాయ్, మండలం నుంచి జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలుగా ఎన్నికై 2022 సంవత్సరంలో రాష్ట్ర మహిళా వి భాగం రాష్ట్ర అధ్యక్షురాలుగా లంబాడి హక్కుల పోరాట సమితి నియమించడం జరిగింది.తన తెలివితేటలతో అంచలం చలుగా ఎదిగి ఎంతోమంది నిరుపేదలకు ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తు న్నారు.తన రాజకీయ ప్రస్థానంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురా లుగా ఎన్నికై,తన సేవలను గుర్తించి మర ల రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు గా ఎన్నుకోవడం జరిగింది.లంబాడి హ క్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం మహిళ అధ్యక్షురాలుగా లంబాడిల హక్కుల సాధన కోసం, నిధులు నివాసా ల కోసం పోరాటం చేస్తానని తెలిపారు. గిరిజనుల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.తనను ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీకి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ధరావత్ గణేష్ నాయక్, జాతీ య అధ్యక్షుడు, మూడ్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీర ఫుల్ సింగ్ నాయక్ సుశీల బాయ్ ఎన్నికను హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షురాలు పునీ భాయ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దేవి బాయ్, అనిత భాయ్,ఉపాధ్యక్షురాలు అచ్చి బై,సునీత భాయ్, కార్యదర్శులు ఎన్.సునీత భాయ్, లక్ష్మీ బాయ్, ఖమ్మం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ధరావత్ జ్యోతిబాయ్, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి తేజావత్ స్వాతి బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎస్సై చొరవతో సోలార్ వీధి దీపాలకు మరమ్మత్తులు

**కారేపల్లి జూన్ 6 ప్రభాతవార్త**



సింగరేణి మండలం ఎర్ర బోడు సమీపములోని వుటవాగు వలస ఆదివాసీ గూడెములోని సోలార్ వీధి దీపాలకు వైరా ఎస్సై తర్వాత శుక్రవారం మరమ్మత్తులు నిర్వహించారు.గత రెండేండ్ల క్రీతం కారేపల్లి ఎస్ ఐ, గా విధులు నిర్వహించిన పుష్పాల రామారావు చొరవ తో, అప్పటి ఇల్లందు సింగరేణి జి ఏం షాలేం రాజు సహకారం తో ఆదివాసి గుడానికి విద్యుత్ సదుపాయము కల్పించారు ఈ గూడెనికి పెద్ద సోలార్ వీధి దీపాలు 80 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయగా అవి గత రెండు నెలలు గా పనిచేయకపోవడంతో గ్రామం అంధకారం లో ఉంది.. దీంతో పలు కుటుంబాలు రాత్రి సమయంలో గాఢాంధకారంలోని ఉండిపోవాల్సి వచ్చింది. ఈ విషయాన్ని గ్రామస్తులు ప్రస్తుత వైరా ఎస్. ఐ రామారావు దృష్టి కి తీసుకు పోవడం తో కొత్త గూడెం సింగరేణి జి ఏం షాలేం రాజు తో మాట్లాడగా శుక్రవారం వీధి దీపాలకు కొత్త బాటరీలు, ఎల్ ఈ డి బల్బ్ లు ఏర్పాటు చేసి మరమ్మతులు పూర్తి చేశారు . వీధి దీపాల సమస్యను పరిష్కరించిన ఎస్సై కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెం క్రైం, జూన్ 6 - ప్రభాతవార్త: బక్రీద్ పండుగ సందర్భంగా కులమతాలకు అతీతంగా సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మున్సిపల్, వెటర్నరీ, విద్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులకు సహకరించాలని తెలిపారు. ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్థన కార్యక్రమాల సమయాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఇప్పటికే ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్లు, పోలీసుల పర్యవేక్షణ, నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిధిలో పశువుల అక్రమ రవాణా నివారించడానికి, చట్ట విరుద్ధ చర్యల కట్టడికి ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పాడి ఆవులను, లేగ దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు. ప్రధానంగా నిబంధనలకు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకోరావద్దని, చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మత సామరస్యానికి భంగం కలిగించే దురుద్దేశంతో విచక్షణ మరచి జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలేవరూ నమ్మవద్దని అన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, తదితర సామాజిక మాధ్యమాల పోస్టులను పర్యవేక్షించేందుకు పోలీస్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఐటి టెక్నికల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉంటే.. జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 నకు, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు పోలీస్ స్టేషన్ల వారిగా హిందు, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులతో కలిసి శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : సీనియర్ సివిల్ జడ్జి కె చంద్రశేఖర్‌రావు

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త

ఖమ్మం న్యాయ సేవాధికార సంస్థ ప్రాంగణంలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి కె. చంద్రశేఖర రావు ,మొబైల్ కోర్టు న్యాయమూర్తి బి.నాగలక్ష్మి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని, మానవులంతా ఆరోగ్యంగా ఉండాలంటే చెట్లు నాటకం ఒకటే మార్గమని, నాటిన మొక్కలను పరిరక్షించడం, కాలుష్యాన్ని నివారించడం, జీవవైవిధ్యం కాపాడటం, భవిష్యత్ తరాల కోసం పర్యావరణ పరిరక్షణ తప్పనిసరి అని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాది మువ్వా నాగేశ్వరరావు న్యాయ సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# జాబ్‌ల కోసం... జేబులు ఖాళీ...




**కొత్తగూడెం- ప్రభాతవార్త:**

**"మీకు జాబ్ కావాలా... అయితే మమ్మల్ని సంప్రదించండి... ఖచ్చితంగా మీకు జాబ్ ఇప్పిస్తామంటూ... ప్రస్తుతం మీరు కాంట్రాక్టు బేస్‌పై చేరితే... ఆ తర్వాత పర్మినెంట్ అవుతుంది... లక్షల్లో జీతం వస్తుంది... ఏదో ప్రైవేట్ కంపెనీ కాదు... ప్రభుత్వ రంగ సంస్థ అయిన నవభారత్‌లో మాకు తెలిసిన అధికారులే మనకు తెలిసిన వాళ్లకు అవకాశం కల్పిస్తామని చెప్పారు... అందుకే మిమ్మల్ని అడుగుతున్నాము... లేదంటే చెప్పండి... వేరే వాళ్లను చూసుకుంటాం... ఎందుకంటే మనోళ్లు కదా ... బాగుపడతారని అనుకొని మీకు ఈ జాబ్ ఇప్పించాలని అనుకుంటున్నాం... అయినా అదృష్టం వచ్చి తలుపు తడిచే వద్దని తీయకపోవడం మీ మూర్ఖత్వం... జీవితంలో అవకాశాలు మళ్లీ మళ్లీ రావు... వచ్చినప్పుడే అందిపుచ్చుకోవాలి..." అంటూ నమ్మబలికి నిరుద్యోగులకు కల్లబొల్లి మాటలు చెప్పి వారి బుట్టలో వేసుకుంటున్నారు... తీరా వారిని నమ్మి డబ్బులు కట్టిన తర్వాత ముఖం చాటేస్తున్నారు..**

**- అమాయక నిరుద్యోగులే లక్ష్యంగా**

**- అధికార పార్టీ అంటూ నమ్మబలికి దర్జాగా మోసం**

**- నవభారత్‌లో ఉద్యోగం ఇప్పిస్తామంటూ టోకరా**

**- లబోదిబోమంటున్న బాధితులు**

**- పోలీసులను ఆశ్రయించనున్నట్లు సమాచారం**

జాబ్ వస్తుంది... ఖచ్చితంగా చేరుతాం అనుకొని నిరీక్షిస్తున్న వారు ఎప్పటికీ జాబ్ రాకపోవడంతో తాము మోసపోయామని అనుకొని లబోదిబోమంటున్నారు. అయితే తాజాగా ఇదే సంఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. నవభారత్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తా మంటూ అధికార పార్టీకి చెందిన వారు టోకరా వేసిన సంఘటన ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది...

**- అధికార పార్టీ అంటూ నమ్మబలికి దర్జాగా మోసం**

పాల్వంచ నవభారత్ కంపెనీలో జాబులు ఇప్పిస్తామని చెప్పి ఏకంగా మూడు లక్షలు వసూలు చేసినట్లు తెలుస్తోంది. అయితే తమ పార్టీయే అధికారంలో ఉంది కదా అంటూ... ప్రజాప్రతినిధి మా వాడే... మేం ఆయనకు కుడి భుజం లా ఉంటాం... మేం ఎవరి పేరు చెప్తే వారికి ఖచ్చితంగా ఉద్యోగం వస్తుందని చెప్పి మరీ వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గిరిజన సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధి పేరును బద్నాం చేస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. అయితే అధికార పార్టీకి చెందిన జూలూరుపాడు అధ్యక్షుడు, కొత్తగూడెంకు చెందిన మరో నాయకుడు ఇద్దరూ కలిసి ఈ దందాకు పాల్పడుతున్నట్లు పలువురు చెప్పున్నారు. ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముందు ఒకరిద్దరికి జాబులు ఇప్పించి... దానిని సాకుగా చూపిస్తూ... ఖచ్చితంగా మీకు కూడా జాబ్ ఇప్పిస్తామంటూ నమ్మ బలికించి మరీ డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**- అమాయక నిరుద్యోగులే లక్ష్యంగా**

దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి... తర్వాత కుదురుతుందో లేదో అనుకొని కొంతమంది ఎమ్మెల్యేలకు నమ్మిన బంట్లుగా కనపడే వారు ఇలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అధికార పార్టీ పేరును గొప్ప చేయాలనో ఏమో తెలియదు కానీ... సదరు ప్రజాప్రతికి మాత్రం కళంకం తెచ్చేలానే ఉన్నారు. అయితే ఒకటే సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే చెంతన చేరి మరీ జెండాలు మోస్తున్నామంటూ చెప్పుకొని వెన్నుపోటు పొడుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కోవలోనే ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన చేరింది. నవభారత్‌లో ఉద్యోగం రావడం అంటే చాలా కష్టం. ఒకసారి ఉద్యోగం వచ్చిందంటే ఇక తమ దశ తిరిగినట్లే అవుతుంది. అలా ఉద్యోగాల కోసం నిరీక్షించే అమాయక నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకొని వారి అవసరాలను ఆసరాగా చేసుకొని ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేసుకొని ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మకలుకుతున్నారు. ఒకరిద్దరికి ఉద్యోగాలు ఇప్పించిన తర్వాత మిగిలిన వారికి ఇప్పించకుండా ముఖం చాటేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో తాము నిండా మునిగిపో యామని,... తమను మోసం చేసారంటూ లబోది బోమం టున్నారు.

**- పోలీసులను ఆశ్రయించ నున్నట్లు సమాచారం**

తామంతా మోస పోయామని... తమను ఉద్యోగాల పేరుతో మోసం చేశారని... సుమారు రూ.3 లక్షల వరకు ఒక్కొక్కరి దగ్గరనుంచి వసూలు చేశారని, న్యాయం చేయాలని వేడుకునేందుకు బాధితులంతా కలిసి పోలీసులను ఆశ్రయించనున్నట్లు సమాచారం. ఎందుకంటే ఓ గిరిజన సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు నాయకులు కలిసి తమ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధి పేరును వాడుకుంటూ దర్జాగా ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారంటూ బాధితులంతా గగ్గోలు పెడుతున్నారు. నవభారత్‌లో ఉద్యోగం అంటే తామంతా ఆశపడి డబ్బులు చెల్లించుకున్నామని, ఇప్పటి వరకు తమకు ఎలాంటి ఉద్యోగాలు ఇప్పించలేదని, తమకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి తమకు న్యాయం చేయాలంటూ నడుం బిగించనున్నారు. పోలీసులను ఆశ్రయించి సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేయనున్నట్లు పలువురు చెప్పున్నారు.